

అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

ఆదివారం 01 జనవరి 2023

శాంతియుతంగా న్యూ ఇయర్ వేడుకలు

నవతెలంగాణ-కోదాదరూరల్

శాంతియుతమైన వాతావరణంలో నూతన సంవత్సరపు వేడుకలు జరుపుకోవాలని పట్టణ టౌన్ ఎస్సై ఎం రామాంజనేయులు అన్నారు. శనివారం పట్టణములో త్రివేణి డిగ్రీ కళాశాలలో జరిగిన కమ్యూనిటీ పోలీస్ వ్యవస్థపై విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడినారు. విద్యార్థులు, యువత మద్యం తాగి బైక్ రైడింగ్ చేయరాదని, ఎలాంటి ఘర్షణ వాతావరణం లేకుండా చూడాలని, నిర్ణయించిన సమయం మేరకు వేడుకలు జరుపుకోవాలని, ప్రతి పౌరుడు యూనిఫామ్ లేని పోలీస్, కాబట్టి శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడవలసిన బాధ్యత ప్రజలపై ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ కె పి చారి, హెచ్ సి మండవ హుస్సేన్ గౌడ్, కోటి,విద్యాసంస్థల చైర్మన్ బాణాల వసంత వెంకటరెడ్డి, ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్ శివకుమార్, సీనియర్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గుత్తా అమిత్ రెడ్డిని కలిసిన ఉదయ్

నవతెలంగాణ- ఆలేరురూరల్ .

ఆలేరు మండలం సారాజీపేట యువకుడు దూడల ఉదయ్ కుమార్ శనివారం తెలంగాణ శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత అమిత్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శనివారం వారి నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట శ్రీను, రోహిత్ తదితరులు ఉన్నారు.





న్యూ ఇయర్ జోష్

- వేడుకలకు యువత సిద్ధం
- ఉత్సాహంగా గడిపేందుకు ముందస్తు ప్లాన్

నవతెలంగాణ- నల్లగొండ

న్యూయర్ జోష్‌కు నల్లగొండ ఉమ్మడి జిల్లా సిద్ధమవుతున్నది. 2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2023 కొత్త ఏడాదికి జిల్లా వాసులు స్వాగతం పలికారు. ఈ క్రమంలో కొందరు శనివారం నుంచి ప్రణాళికలు సిద్ధం చేసుకుంటుండగా, పలువురు రిసార్ట్‌లు, బ్యాంకెట్ హాల్‌లు, హాలిడే ట్రిప్‌లు బుక్ చేసుకుని వేడుకలకు సిద్ధమయ్యారు. రాబోయే కొత్త సంవత్సరం తమ జీవితంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని, సంతోషంగా గడవాలని ఆకాంక్షిస్తూ వేడుకలకు సిద్ధమవుతున్నారు. అలాగే, పలు కళాశాలలు, పాఠశాలల్లో సైతం వేడుకల కోసం నిర్వాహకులు సమాయత్తమవుతున్నారు.

నగరవాసులకు కొత్త కల్చర్

న్యూ ఇయర్ వేడుకల్లో భాగంగా యువత కొత్త కల్చర్‌కు తెరలేపుతున్నారు. పట్టణాలు, నగరాల్లో వేడుకలకు దూరంగా ఉంటూ, ఫాం హౌస్‌లు, రిసార్ట్స్, బ్యాంకెట్ హాల్స్‌ను ముందుగా బుక్ చేసుకుని, వేడుకలను అక్కడే నిర్వహించుకునేందుకు సిద్ధమయ్యారు. ఇందుకు జిల్లా పరిసరాల్లోని పలు రిసార్ట్స్, ఫాంహౌస్‌ల నిర్వాహకులు సైతం ధరలను అందుబాటులోకి తీసుకువచ్చి తక్కువ ధరలో సేవలు అందిస్తున్నారు. ఈ క్రమం వారికి ఆయా రిసార్ట్‌లలోనే మద్యం, మాంసం, స్విమ్మింగ్ పూల్స్, క్యాంప్ ఫైర్, బార్బీక్యూ ఇలా యువతను ఆకట్టుకునే స్థాయిలో ఏర్పాటు చేస్తున్నారు. వీటితో పాటు యువత ఆసక్తిని బట్టి డీజేలు, లేజర్ లైటింగ్, ఓపెన్ బార్, రేన్ డ్యాన్స్ ఇలా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తున్నది. అలాగే, పది నుంచి 30 వరకు ఉన్న సభ్యులు బ్యాంకెట్ హాల్స్ బుక్ చేసుకుని వేడుకలు నిర్వహించుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇందులో తమకు కావాల్సిన మెనూకు 600 నుంచి 900 వరకు వెచ్చిస్తున్నారు.

బిజీగా మారనున్న బేకరీలు. . .

ప్రజల అభిరుచులకు అనుగుణంగా వ్యాపారులు నోరూరించే కేక్‌లను తయారు చేసి జిల్లాలలో ప్రత్యేక ఆఫర్లను ప్రకటించారు. వెనీలా కేక్, స్ట్రాబెర్రీ, బట్టర్ స్కాచ్, ఫ్రూట్స్‌కేక్, కూల్‌కేక్‌తో పాటు పలు రకాలైన కేక్‌లను అమ్మకాలకు సిద్ధం చేశారు. యువతను ఆకర్షించేందుకు కేక్‌లను కేజీకి 250 నుంచి 800 వరకు అమ్మకాలకు పెట్టారు. ఎగ్‌లెస్, కూల్ కేక్‌లు కేజీ 350 నుంచి 1500 వరకు విక్రయిస్తున్నారు. వీటితోపాటు ప్రత్యేక ధరలతో చికెన్, మటన్, చికెన్ ధమ్ బిర్యానీ, వెజ్ బిర్యానీ, విజిటేబుల్ బిర్యానీలను విక్రయిస్తున్నారు. వీటికి కూల్ డ్రింక్స్ బహుమతిగా ఇస్తూ పలు చోట్ల వ్యాపారులు జనాలను ఆకట్టుకున్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన పలు బిర్యానీ కేంద్రాల నిర్వాహకులు తక్కువ ధరలకు కేజీ, 2 కేజీలు, 5 కేజీలు, 10 కేజీల బిర్యానీని బకెట్ల ద్వారా కస్టమర్లకు అందించనున్నారు.

రాత్రి 10 నుండి ఆంక్షలు విధించిన పోలీసులు. ..

31వ తేది రాత్రి 10 గం. నుండి పోలీసులు స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే అలాంటి వారిని అదుపులోకి తీసుకుని జరిమానా, వాహనం సీజ్ చేయడం, లైసెన్స్ రద్దు చేయడం, బైయిండోవర్ లాంటి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే హెచ్చరించారు. ట్రిబుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండ వాహనం నడిపితే కూడా చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు ప్రకటన చేయడంతో ముందస్తుగా యువకులు అప్రమత్తమయ్యారు. మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బందితో అక్రమ సిట్టింగులు, ఆరుబయట మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలను వేదింపులకు గురి చేస్తూ,ఇబ్బందులను పెట్టే వారిపై ఎప్పడికప్పుడు పర్యవేక్షణ నిర్వహిస్తామని తెలపడంతో యువకులు ఫామ్ హౌస్ లు, రిసార్ట్స్ హెూటల్స్, బుక్ చేసుకున్నారు.



వ్యాపార సంస్థగా రాజకీయం

- జానకమ్మ ఆశయాలను సాధించాలి
- మజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ- మిర్యాలగూడ

వ్యాపార సంస్థగా రాజకీయం మారిపోయిందని మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. కట్టబోయిన జానకమ్మ 12వ వర్ధంతి సందర్భంగా శనివారం నందిపాడు చౌరస్తా వద్ద ఆమె స్థూపానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గెలవడం లక్ష్యంగా పనిచేసి ఆ తర్వాత కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. డబ్బులతో ఏదైనా చేయవచ్చని పాలకులు భావిస్తున్నారని భవిష్యత్తులో ప్రజలు చైతన్యవంతులై అలాంటి వారికి బుద్ధి చెప్తారని హెచ్చరించారు. మిర్యాలగూడ పరిసర ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమానికి జానకమ్మ పునాది వేశారని గుర్తు చేశారు. ఎంతోమంది కార్యకర్తలకు అన్నం పెట్టిన అన్నపూర్ణగా జానకమ్మ నిలిచారని అన్నారు. ఆమె సాధన కోసం కార్యకర్తలు కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, రాగిరెడ్డి రంగారెడ్డి,పి వరలక్ష్మి, శశిధర్ రెడ్డి, పరుశు రాములు, ఆయూబ్, తిరుపతి రామ్మూర్తి, సీనియర్ నాయకులు జగదీష్ చంద్ర, సత్యనారాయణ రావు, గాదె పద్మ, పాపి రెడ్డి, రామారావు, బిఎం నాయుడు, గోవర్ధన, ఊర్మిళ పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

నవతెలంగాణ-చౌటుప్పల్

క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడ్తాయని మాజీ ప్రభుత్వ విప్ కర్నె ప్రభాకర్ అన్నారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లిలోని ముస్కు మధుసూదన్‌రెడ్డి స్టేడియంలో జెజెఆర్ ఫౌండేషన్ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తుందన్నారు. జెజెఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహిస్తున్న క్రీడలతో మట్టిలో మాణిక్యాలు వెలుగులోకి వస్తాయన్నారు. యువత క్రీడల్లో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కౌన్సిలర్ ఆలె నాగరాజు, మాజీ వార్డు సభ్యులు దండ అరుణ్‌కుమార్, బత్తుల విప్లవ్‌కుమార్, ఫౌండేషన్ ఛైర్మన్ జొర్రిగల జ్ఞానేశ్వర్, వేణుయాదవ్, పెద్దగోని రమేశ్‌గౌడ్, దర్శన్, శ్రీరాములు పాల్గొన్నారు.



4న కాసర్ల కమలమ్మ సంతాప సభ

నవతెలంగాణ- నల్లగొండ

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు కాసర్ల కమలమ్మ సంతాప సభ ఈ నెల 4న ఉదయం భాదేగూడెంలో నిర్వహిస్తున్నట్లు సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎండి సలీం తెలిపారు. శనివారం పట్టణంలోని బాదేగూడెంలో సీపీఎం శాఖ కార్యదర్శి పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి అధ్యక్షతన శాఖా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాసర్ల కమలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయడానికి 4న బాదేగూడెంలో సంతాప సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నరసింహారెడ్డి, జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాశం పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు దండేపల్లి సత్తయ్య, సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి, వంగర సత్తయ్య, అద్దంకి నరసింహ, కాసర్ల గౌతంరెడ్డి, రాపోలు చంద్రయ్య కర్నాటి శ్రీరంగం మండడి శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.



అథ్లెటిక్స్ మీట్‌కు తిరుమలగిరి పాఠశాల విద్యార్థులు

నవతెలంగాణ -చివ్వేంల

నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ కు తిరుమలగిరి (జి)పాఠశాల విద్యార్థినిలు స్రవంతి, కీర్తన (600 మీటర్ల పరుగు పందెం)కు ఎంపికయ్యారు. జనవరి 12, 13, 14 తేదీలలో పాట్నాలో జరిగే 18వ నేషనల్ ఇంటర్ డిస్ట్రిక్ట్ జూనియర్ అథ్లెటిక్స్ మీట్ –2023లో అండర్ 14,16 ఎంపిక కావడం పట్ల వారి తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.



నైతిక విలువలతో కూడిన విద్యనందించాలి

- కలెక్టర్ పమేలా సత్పతి



నవతెలంగాణ -భువనగిరి రూరల్

విద్యార్థులకు పాఠ్య అంశాలతో పాటు నైతిక విలువలకూడిన విద్యనందించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం కలెక్టరేట్‌లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు . బడుగు , బలహీన ఆర్థికంగా వెనకబడిన వర్గాల పిల్లలు విద్యను అభ్యసించే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తుందన్నారు . ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి విద్యార్థులను తీర్చిదిద్దాలని పేర్కొన్నారు . కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రేపాక ఉమ , ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి భాస్కర్ రెడ్డి , రాష్ట్ర క్రీడా కో కన్వీనర్ కొత్తకొండ శ్రీధర్ , జిల్లా గౌరవ అధ్యక్షులు పల్లా రామకృష్ణ రెడ్డి , ఆర్థిక కార్యదర్శి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , జిల్లా బాధ్యులు నవీన్ , రాగిరు పాండు గౌడ్, పాండు , హరి ప్రసాద్ , ఇరుగు యాదగిరి , సంతోష్ , లింగయ్య లు పాల్గొన్నారు

రాములు మృతి లారీ మోటార్ వర్కర్స్ యూనియన్‌కు తీరని లోటు



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రానికి చెందిన అన్నెమోని రాములు మృతి లారీ మోటార్ వర్కర్స్ యూనియన్‌కు తీరని లోటు అని ఎఆర్‌టీడబ్ల్యుఎఫ్ అధ్యక్షులు ఎమ్‌డి.పాషా అన్నారు. శనివారం రాములు మృతదేహాన్ని పాషాతోపాటు నాయకులు సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా పాషా మాట్లాడుతూ కార్మిక సమస్యల పరిష్కారం కోసం రాములు అనేక పోరాటాలు నిర్వహించినట్టు తెలిపారు. ట్రాన్స్ పోర్టు యూనియన్ సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని పేర్కొన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, చేనేత కార్మికసంఘం జిల్లా అధ్యక్షులు గోశిక స్వామి, సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు, ఆదిమూలం నందీశ్వర్, కొంతం శ్రీనివాస్‌రెడ్డి, రాములు పాల్గొన్నారు.



అర్హులైన వారికే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

అర్హులైన వారందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని దండు మల్కాపురం గ్రామ సర్పంచ్ ఎలువర్తి యాదగిరి తెలిపారు. దండు మల్కాపురం గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం గ్రామసభ నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు గ్రామంలో నిర్మించడం అభినందనీయమని అన్నారు. సొంత జాగా ఉన్నవారికి ఇండ్ల నిర్మాణం చేసుకునేవారికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారుల కోసం మొదటి గ్రామసభ నిర్వహించారు. అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. మూడు రోజుల్లో దరఖాస్తులు తీసుకుంటామని స్పష్టం చేశారు. చివరి గ్రామసభ ద్వారా లబ్దిదారులను ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మాన్యా నాయక్, మండల తహసిల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీవో సందీప్ కుమార్, ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్, గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలి

నవతెలంగాణ-మఠంపల్లి



అర్హులైన అన్నివర్గాల పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టించాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో శనివారం తహసిల్దార్ సాయాగౌడ్‌కు మెమోరాండం ఇచ్చారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఇల్లుకావాలని దరఖాస్తు చేసుకున్న 400 మందికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్, పార్టీ మండల కార్యదర్శి మాలోతు బాలు నాయక్ ,ప్రజా సంఘాల నాయకులు సయ్యద్ రన్‌మియా, కంటు కోటయ్య, పొదిల సైదులు, బి శంబయ, నరసింహ, రవి, మక్త ఆలీబాబా, పి రాము, ఆర్ వినోద్, కావ్య, సుక్కమ్మ పాల్గొన్నారు.

ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్



నవతెలంగాణ- నకిరేకల్

రాష్ట్రంలోని పేద ప్రజలు ఆపదకాలంలో ఉన్నపుడు ఆదుకునే ఆపద్బాంధవుడు సీఎం కేసీఆర్ అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కొనియాడారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేతపల్లి మండలం కొత్త పేట గ్రామానికి చెందిన ఇట్టమల్ల నరేష్ కు రూ. 2.50 లక్షలు, ఉప్పలపహాడ్ గ్రామానికి చెందిన ఎర్రప్ల నాగరాజు కు మంజూరైన రూ ఒక లక్ష ఎల్వోసి చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ప్రాణాలకు విలువిచ్చి వారి కోసం తాను అహర్నిశలు కృషి చేస్తున్నానని తెలిపారు. ప్రాణపాయ స్థితిలో ఉండి వైద్య ఖర్చులు చెల్లించలేని పరిస్థితుల్లో పేద ప్రజల కోసం అండగా నిలుస్తానని పేర్కొన్నారు.


క్యాలెండర్‌ఆవిష్కరణ : పీఆర్‌టీయూ టీఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 క్యాలెండర్ను శనివారం స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ తో పాటు పిఆర్టియు సంఘం బాధ్యులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకానికి బాలారిష్టాలు

- ఏజెన్సీల నడ్డి విరుస్తున్న గుడ్డు..
- అప్పుల పాలవుతున్న ఏజెన్సీలు

నవతెలంగాణ- నల్లగొండ

సర్కారి పాఠశాలల్లో విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని ప్రభుత్వం అమలుచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం బాలా రిష్టాలు ఎదుర్కొంటుంది. నల్లగొండ జిల్లాలో 1404 పాఠశాలలలో 1 నుండి 5 తరగతి వరకు 62,526 విద్యార్థులు, 6 నుండి 10 తరగతి వరకు 52,297 మంది విద్యార్థులు పాఠశాలలో విద్యను అభ్యసించుచున్నారు. వీరికి విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాల కు వస్తున్న ప్రతి విద్యార్థికి బలమైన పౌష్టికాహారం అందించాలని నిర్దేశించారు. ఈ నేపథ్యంలో నిత్యం విద్యార్థులకు అందించవలసిన పౌష్టికాహారం మెనూను ప్రభుత్వం ప్రకటించింది. మెనూలో వారానికి మూడు రోజులపాటు గుడ్డు పెట్టాలని ఆదేశాలు జారీ చేశారు. మూడు రోజులు గుడ్డు తో పాటు భోజనంలో కూర సాంబారు పెట్టాలని నిర్ణయించారు. బియ్యం ప్రభుత్వం సరఫరా చేస్తూ , గుడ్డు, కూరగాయలు, కూరకు కావలసిన పచారీ సామాగ్రి ఏజెన్సీలు పెట్టుబడులు పెట్టి తయారు చేయాల్సి ఉంటుందని ఆదేశించారు. కూర తయారీ కి ప్రభుత్వం ఒక్కో విద్యార్థికి ప్రాథమిక పాఠశాలలో రోజుకు నాలుగు రూపాయల తొంబై పైసలు, ఉన్నత పాఠశాలలో ఏడు రూపాయల 90 పైసలు నిర్ణయించారు. గుడ్డు అందజేసే మూడు రోజుల్లో అదనంగా గుడ్డుకు నాలుగు రూపాయలు కేటాయించారు.





నడ్డి విరుస్తున్న గుడ్డు..

గుడ్డుకు ప్రభుత్వం ఇస్తున్న ఖర్చు నాలుగు రూపాయలు మాత్రమే. కానీ మార్కెట్లో కోడిగుడ్డు 7 రూపాయల నుండి 8 రూపాయల మధ్య ఉంది. ప్రభుత్వం చెల్లించేది నాలుగు రూపాయల కావడంతో మధ్యాహ్న భోజనంలో గుడ్డు వడ్డించడం పెను భారంగా మారిందని ఏజెన్సీ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంద మంది విద్యార్థులు హాజరై భోజనం చేసిన పాఠశాలలో కోడిగుడ్డు ఖర్చు 700 రూపాయలు వస్తుందని, ప్రభుత్వం ఇచ్చేది 400 రూపాయలు మాత్రమేనని దీంతో గుడ్డు పెట్టి నప్పుడల్లా రెండు మూడు వందల రూపాయలు నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్లో నూనె కారం ఉప్పు పప్పు ఇతర సామాగ్రి ధరలు మండి పోతూ ఉండడంతో వంటావార్పు చేయడం భారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అప్పుల పాలవుతున్న ఏజెన్సీలు. ..

వారంలో మూడు రోజులు గుడ్డు అందించడం సాధ్యం కాదని కొన్ని పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులతో ఏజెన్సీలో ఘర్షణకు దిగుతున్నాయి. మరికొన్ని చోట్ల వంటావార్పు గిట్టుబాటు కాలేదని చేతులెత్తేస్తున్నారు. బయట కూలికి వెళ్తే రోజుకు 800 రూపాయలు వస్తుందని కూలీ, వంటావార్పు చేస్తే నెలకు వెయ్యి రూపాయలు వేతనం మాత్రమే చెల్లిస్తున్నారని, విద్యార్థులకు యూనిట్ కాస్ట్ కి ఇచ్చే దానిలో ఏమీ మిగలడం లేదని పెట్టుబడులు పెట్టి అప్పులపాలు అవుతున్నామని ఏజెన్సీ మహిళలు వాపోతున్నారు. మార్కెట్ లో పెరిగిన ధరలను బట్టి కూర ఖర్చు ఒక విద్యార్థికి 15 నుండి 20 రూపాయలు చెల్లించాలని , కోడిగుడ్లను బియ్యం మాదిరిగా ప్రభుత్వమే సరఫరా చేయాలని ఏజెన్సీలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ పథకంలో ఏజెన్సీలను ఎత్తివేసి సంక్షేమ హాస్టల్ లో మాదిరిగా పర్మినెంటు కుక్, హెల్పర్, ఇతర సిబ్బంది నియామకం చేసే అమలు చేయాలని ఉపాధ్యాయ వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
ఆదివారం 01 జనవరి 2023



నాట్లు పూర్తి అయ్యేంతవరకు సాగునీరు : ఎమ్మెల్యే

నవ తెలంగాణ- మిర్యాలగూడ



వరి నాట్లు పూర్తయ్యేంత వరకు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ఆయకట్టు ప్రాంత రైతులకు సాగునీటి విడుదల అవుతుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. రబీ కాలానికి సాగు నీటి విడుదల కొనసాగుతుందని చెప్పారు. రైతులు ఎవరు ఆందోళన పడవలసిన అవసరం లేదు అన్నారు. సంబంధిత అధికారులచే సంప్రదింపులు జరిపి నీటి విడుదలను కొనసాగించునున్నట్టు తెలిపారు. ఆయకట్టు ప్రాంత రైతులు నీటిని జాగ్రత్తగా వినియోగవించుకోవాలని కోరారు.

డీజేలకు, ర్యాలీలకు అనుమతి లేదు

నవతెలంగాణ -డిండి

నూతన సంవత్సరం సందర్భంగా ఎటువంటి ర్యాలీలకు, డీజేలకు అనుమతి లేదని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, నృత్యాలు చేసినా, సౌండ్ బాక్సులతో నృత్యాలు చేసినా, చట్టరీత్యా చర్యలు తీసుకోనబడుతుందని సీఐ పరశురాము పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజలెవరు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ రోడ్లపైకి రాకూడదని, 31 న రాత్రి 10:00 గంటల నుండి డ్రంక్ అండ్ డ్రైవ్, స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి కేసులు చేస్తామని పేర్కొన్నారు. ప్రశాంతత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిండి ఎస్సై జి.సురేష్ పాల్గొన్నారు.



శరవేగంగా పట్టణంలో అభివృద్ధి

- కొద్దిరోజుల్లో సుందరమయంగా పట్టణం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి పేర్కొన్నారు. శనివారం నల్లగొండ మున్సిపల్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన సాధారణ సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన నల్లగొండ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను గూర్చి వివరించారు. కొద్ది రోజుల్లోనే అభివృద్ధి పనులు పూర్తయి నల్లగొండ పట్టణం సుందరమ్మయంగా తయారవుతుందని అన్నారు. కొద్ది రోజుల క్రితం నల్లగొండకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ లు అభివృద్ధికి అవసరమైన సూచనలు చేసి బడ్జెట్ ను కూడా విడుదల చేసినట్లు సమావేశంలో వివరించారు. ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అభివృద్ధి పనులన్నింటినీ వచ్చే జూన్ నెల వరకు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన ఎజెండా అంశాలను తీర్మానించారు. సమావేశం అనంతరం నల్లగొండ పట్టణంలో విద్యుత్ ఆదా చేయడంలో అధికారులు చేసిన కృషిగాను నల్లగొండ మున్సిపాలిటీకి గోల్డ్ మెడల్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కోఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి, కంచర్ల తేజశ్రీ, రేణుక ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ రమణ కి సన్మానం చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, టిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, కౌన్సిలర్లు పిల్లి రామరాజు యాదవ్ మున్సిపల్ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

ఆదాయానికి గండి కొడతారా....

అధికారుల తీరుకు నిరసనగా కాంగ్రెస్, బిజెపి వాకౌట్...

నల్లగొండ పట్టణంలోని ప్రకాశం బజార్ లో ఉన్న షాపులను విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఈ నిర్ణయాన్ని తప్పుపడుతూ కాంగ్రెస్, బిజెపి పార్టీలు మున్సిపల్ సమావేశాన్ని వాక్ అవుట్ చేశాయి. అనంతరం మున్సిపల్ కార్యాలయం ప్రధాన ద్వారం ఎదుట ఫ్లా కార్డులు ప్రదర్శించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ దుకాణ సముదాయాలను విక్రయించకుండా ఆదాయాన్ని పెంచుకోవాలన్నారు. వార్డు అభివృద్ధి పనులకు 10 లక్షల చొప్పున కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రధాన రోడ్లు అభివృద్ధి చేస్తూ కాలనీలను పట్టించుకోవడంలేదని అందుకే అధికారుల తీరును వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం...

- ఫ్యాన్ తిరుగుతూ ఉడిపడిన స్లాబ్ పెచ్చులు
- నాసిరకంగా 'మన ఊరు మనబడి' పనులు
- ఎల్లారెడ్డిగూడెం పాఠశాలలో ఘటన

నవతెలంగాణ-నార్కట్ పల్లి

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కనీస సౌకర్యాలు కల్పించి ప్రవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన మన ఊరు మనబడి పథకం ప్రారంభమైనప్పటికీ ప్రస్తుత లక్ష్యం ఘనమైనప్పటికీ అధికారులు అరసత్వం కాంట్రాక్టర్ల కక్కుర్తి వ్యవహారంతో నాసిరకంపనులతో నీరుగారిపోతుంది. ప్రభుత్వం లక్షల రూపాయలు వెచ్చించి ప్రాథమిక , ఉన్నత పాఠశాలలో గతంలో నిర్మించి ఉన్న పాఠశాల భవనాలకు రిపేరు చేయడం, మంచినీటి సౌకర్యం విద్యుత్తు తో పాటు ప్రహరీ గోడ ఏర్పాటు చేసినందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ప్రభుత్వం ఒకవైపు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశాలు జారీజేసి టెండర్ సిస్టం ద్వారా పంచాయత్ రాజ్ ఇంజనీరింగ్ విభాగానికి పాఠశాల విద్యా కమిటీకి సమన్వయం చేస్తూ పనులు చేసే విధంగా ఆదేశాలు జారీ చేసింది. మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మనబడి నాసిరకం పనులతో పాత భవనానికి రిపేరులో భాగంగా స్లాబ్ కు మరమ్మతులు చేశారు పెచ్చులూడి విద్యార్థుల మీద పడి చిన్నచిన్న గాయాలతో బయటపడిన సంఘటన శనివారం చోటుచేసుకుంది.





ఫ్యాన్ తిరుగుతూ ఉడిపడిన స్లాబ్ పెచ్చులు

మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మనబడి పథకం కింద పాత భవనానికి పెచ్చులు ఊడిపోవడంతో మరమ్మతు లు చేశారు.



నాసిరకం పనులు తూతూ మంత్రంగా చేయడంతో తరగతి గదిలో తరగతి గదిలో 30 మంది విద్యార్థులు ఉన్నారు మధ్యాహ్న సమయం కావడంతో వుక్కపోతకు తట్టుకోలేక ఫ్యాన్ వేశారు . ఫ్యాన్ వేగానికి స్లాబ్ పెచ్చులు ఊడిపడ్డాయి. విద్యార్థులు బయో ఆందోళనకు గురై బయటకు పరుగులు తీశారు . నలుగురు విద్యార్థుల తలపై స్లాబు పెచ్చులు పడ్డాయి.

మన ఊరు మనబడి నాసిరకం పనుల తీరు

మన ఊరు మన బడి పథకం కింద పాఠశాలకు మంజూరైన పనులను చేసేందుకు ఎంపికైన కాంట్రాక్టర్ అనుభవం లేకపోవడం అధికారుల పర్యవేక్షణ లోపంతో కాంట్రాక్టర్లు తూతూ మంత్రంగా నాసిరకం పనులతో మమ అనిపిస్తున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలలో గతంలో ఎన్నడు లేనివిధంగా నిధులు మంజూరు అయినప్పటికీ పాఠశాలలు అనుకున్నంత స్థాయిలో మెరుగుపడడం లేదని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ పనులు, సిమెంట్ పనులు, నాసిరకంగా చేస్తున్నారని ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

లివర్డ్ అండ్ డీడ్ స్కూల్‌లో న్యూ ఇయర్ వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



పట్టణంలోని సంతోష్ నగర్ వర్డ్ అండ్ డీడ్ పాఠశాలలో శనివారం న్యూ ఇయర్ వేడుకలను చైర్మెన్ వంగాల నిరంజన్ రెడ్డి-పుష్పలత,డైరెక్టర్ కృపాకర రెడ్డి,ప్రిన్సిపాల్ నవీన్ రెడ్డి,పాఠశాల విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ న్యూ ఇయర్ వేడుకలను పాఠశాల విద్యార్థుల మధ్య జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందపాకపనేజ ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆచార్య ఇన్స్టిట్యూట్ వినోబారెడ్డి, మతిన్, నాగయ్య, విజయ్, వెంకటేశ్వర్లు, గాయత్రి, షాహిన్, శ్రీనివాస్, చౌదరి ట్యుటోరియల్ సుధాకర్ చౌదరి,రామ తారక,తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన ఉపకులపతి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఎంజి యూనివర్శిటీకి సంబంధించిన 2023 సంవత్సర క్యాలెండర్ ను ఉపకులపతి ఆచార్య చొల్లేటి గోపాల్‌రెడ్డి శనివారం ఎంజియూలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ ఆచార్య తుమ్మ కష్టారావు, ఆచార్య అల్వాల రవి, డాక్టర్ అంజిరెడ్డి, డాక్టర్ ఆకుల రవి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ అన్నపూర్ణ, అరుణ ప్రియ, డాక్టర్ మద్దిలేటి, డాక్టర్ ప్రేమ్సాగర్, హరీష్ కుమార్, డాక్టర్ కళ్యాణి పాల్గొన్నారు.

నల్లపు కిరణ్ కుమార్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



ఏ స్టడీ ఆఫ్ ఆపరేటర్ ఫ్రేమ్స్ ఇన్ హిల్బర్ట్ స్పేసెస్ అంశం పై పరిశోధనకు గాను ఎంజియూ అధ్యాపకుడు నల్లపు కిరణ్ కుమార్ శనివారం డాక్టరేట్ పట్టా అందుకున్నారు. తన పరిశోధన ద్వారా రైల్వే సిగ్నల్ ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్ రంగంలో, అదేవిధంగా సిగ్నల్ ప్రాసెసింగ్ లో ఉపయోగపడుతుందని తెలియజేశారు. డాక్టర్ ఉపేందర్ రెడ్డి పర్యవేక్షణలో పరిశోధన చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య చొల్లేటి గోపాల్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య తుమ్మ కష్టారావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ఎస్ అన్నపూర్ణ తదితరులు కిరణ్ కుమార్ కు అభినందనలు తెలియజేశారు.

కోలాట బృందానికి చీరల పంపిణీ

నవతెలంగాణ -నాంపల్లి

మండలంలోని పసునూరు గ్రామానికి చెందిన 31 మంది కోలాట బృందానికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి శనివారం చీరలు పంపిణీ చేశారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో పసునూరు గ్రామంలో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా కొత్తగా కోలాటం నేర్చుకుంటున్న మహిళలను చూసిన మంత్రి వారిని అభినందించి ఎన్నికల తర్వాత తనను కలవాలని సూచించారు. అందులో భాగంగా గ్రామ మాజీ సర్పంచ్, మండల బిఆర్ఎస్ అధికార ప్రతినిధి పోగుల వెంకట్ రెడ్డి, పసునూరు రైతు బంధు సమితి అధ్యక్షురాలు పోగుల విజయ ఆధ్వర్యంలో శనివారం మంత్రి నివాస గృహంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డి వారందరకి చీరలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో కందుకూరు జడ్పీటీసీ సభ్యులు జంగారెడ్డి, నాంపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షులు నడింపల్లి యాదయ్య గౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలి

నవజీవన్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ

పట్టణంలోని నవజీవన్ హైస్కూల్‌లో శనివారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ -2 పోలీస్ ఇన్స్పెక్టర్ సురేష్ హాజరై నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. న్యూ ఇయర్ కేకే కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్ లు అతిగా వాడవద్దని, నేర ప్రవత్తి నీ అలవరచుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమానికి స్కూల్ కరస్పాండెంట్ రామకవచం నాగరాజు అధ్యక్షత వహించగా, ప్రిన్సిపల్ విజయ కుమారీ, డైరెక్టర్ నాగమణి, వాజిద్, పురుషోత్తం రెడ్డి, శ్రీధర్, శ్రీనాథ్, పాపయ్య, వెంకటేశ్వరలు, రామారావు, పద్మ, సరస్వతి, హైమవతి, అరుణ, ఆసియా, మహేశ్వరి, విజయలక్ష్మి అర్పిత, పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవ తెలంగాణ- నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని సుందరయ్య నగర్ కు చెందిన సోమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి రోడ్డు ప్రమాదంలోమృతి చెందారు. శనివారం ఆయన మతదేహాన్ని టిపిసిసి రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి దైద రవీందర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాసరెడ్డి మాతృమూర్తిని పరామర్శించి ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులకు రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు పన్నాల రాఘవ రెడ్డి , యూత్ కాంగ్రెస్ నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షుడు ముద్దం విజయ్ , భూతుకురి వెంకట్ రెడ్డి , యం.డి యూసుఫ్ , పందిరి సతీష్ పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీలో సాయికుమార్‌కు నేషనల్ అవార్డు

నవతెలంగాణ- నకిరేకల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అరకులో ఖమ్మం ఫోటో ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 27 నుంచి 30వ తేదీ వరకు జరిగిన 10వ నేషనల్ లెవెల్ వర్క్ షాప్ ఫోటోగ్రఫీ పోటీల్లో నకిరేకల్ మండలం చందుపట్లకు చెందిన కొప్పు సాయికుమార్ కు ఆర్టిస్టు ప్రో ట్రాయిట్ విభాగంలో జాతీయస్థాయి అవార్డు, అదేవిధంగా గిరిజన విభాగంలో కొండ జానికి గోల్డ్ మెడల్ లభించింది . తెలంగాణ స్టేట్ ఫోటోగ్రఫీ అకాడమీ సెక్రటరీ విశ్వేందర్ రెడ్డి కెపిఓ చైర్మన్ రావుల సునీత ఆంధ్ర ప్రదేశ్ అకాడమీ సెక్రటరీ సుధాకర్ ప్రముఖ ఫ్యాకల్టీ బండి రమణ ప్రముఖ ఫ్యాషన్ ఫోటోగ్రఫీ అగర్వాల్ చేతుల మీదుగా శనివారం అవార్డు లు అందుకున్నారు. వీరిని నకిరేకల్ కు చెందిన పలువురు ఫోటోగ్రాఫర్లు అభినందించారు.

ఎస్ఎస్ఆర్ హైస్కూల్లో న్యూఇయర్ వేడుకలు

నవతెలంగాణ-మునుగోడు

మండల కేంద్రంలోని ఎస్ ఎస్ ఆర్ హైస్కూల్లో నూతన సంవత్సర వేడుకలను ఉపాధ్యాయులు విద్యార్థులతో కలసి శనివారం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం బిక్షం గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు నూతన సంవత్సరం లో కొత్త లక్ష్యాన్ని పెట్టుకొని లక్ష్య సాధన కోసం పట్టుదలతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు . ఈ విద్యా సంవత్సరం నూటికి నూరు శాతం ఉత్తీర్ణతతో పాటు టెన్ బై టెన్ శాతం సాధించేందుకు విద్యార్థులు పోటీ తత్వంతో చదవాలని అన్నారు.



అభివృద్ధి, సంక్షేమం కొత్త సంవత్సరంలో మరింత వేగవంతం



- నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ- నల్లగొండ

యావత్ తెలంగాణా సమాజం సుభిక్షంగా ఉండాలి అన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి తెలిపారు. అధికారంలోకి వచ్చిందే తడవుగా అందుకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేసి విజయవంతం అయ్యిందని ఆయన కొనియాడారు. నూతన సంవత్సరంలో అడుగుపెట్టిన సందర్భంగా శనివారం ఆయన ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ ఉద్యమం ప్రారంభించిన రోజున రూపొందించిన ఎజెండా 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి అధికారంలోకి రాగానే అమలు పరిచిన చరిత్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దని ఆయన తెలిపారు. ఎప్పటికప్పుడు ప్రజల ఆకాంక్షలకు తగిన ప్రణాళికలు రూపొందించి సుభిక్షమైన పాలనను అందించి కొత్త ఒరవడిని సృష్టించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. అదే ఒరవడితో నూతన సంవత్సరంలోనూ సంక్షేమం,అభివృద్ధిని సమపాళ్లలో రంగరించి ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టేలా నిర్ణయాలు ఉంటాయన్నారు. అదే సమయంలో ప్రజలు నూతన సంవత్సరంలో తీసుకోబోయే నిర్ణయాలు వారి అభ్యున్నతికి దోహదపడాలని ఆకాంక్షించారు.

పలు కుటుంబాలకు ఎమ్మెల్యే చిరుమర్తి పరామర్శ

నవతెలంగాణ- కేతపల్లి

మండలంలోని కొప్పోలు గ్రామంలో మాజీ సర్పంచ్ కళ్ళు బిక్షం రెడ్డిని శనివారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పరామర్శించారు. చీకటిగూడెంలో ముత్తినేని చిన సైదయ్యమృతదేహానికి పులా మాల వేసి నివాళు లు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కొత్తపేట గ్రామంలో పట్టేటి వెంకటయ్య కుమారుడు ఇటీవలే మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు రూ.20 వేలఆర్థిక సహాయం చేశారు. గ్రామానికి చెందిన తండు అనంతమ్మ మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న నామ శాంత ని పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. వివిధ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మండలంలో కొత్తపేట గ్రామానికి చెందిన ఇట్టమల్ల నరేష్ కు, 2.5 లక్షలు , ఉప్పలపాడు గ్రామానికి చెందిన ఏర్పుల నాగరాజుకు లక్ష రూపాయల ఎల్ ఓసి చెక్కులను అందజేశారు. ఈ ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకటరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

4న మిర్యాలగూడకు సంఘర్ష యాత్ర

- రాష్ట్ర కార్యదర్శి చిన్నపాక లక్ష్మీనారాయణ

నవతెలంగాణ-మిర్యాలగూడ



రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ పరిరక్షణ, ఎం వి యాక్ట్ 2019 రద్దు చేయాలని ఈ నెల 3 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరగనున్న సంఘర్ష యాత్ర ఈ నెల 4న మిర్యాలగూడకు రానుందనీ, దీనిని జయప్రదం చేయాలని ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి చిన్నపాక లక్ష్మీనారాయణ, సిఐటియు రాష్ట్ర నాయకులు డబ్బికారి మల్లేష్ పిలుపునిచ్చారు. యాత్రను జయప్రదం చేయాలని మిర్యాలగూడ పట్టణ కేంద్రంలో ఆటో కారు లారీ అడ్డా ప్రదేశాల జనరల్ బాడీ సమావేశాలు, కరపత్రం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 20 లక్షల మంది కార్మికులు రవాణా రంగ పై ఆధారపడి జీవిస్తున్నారనీ, వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మందికి ఉపాధిని రాష్ట్రానికి ఆదాయాన్ని సమకూరుస్తున్న రంగాలలో రవాణా రంగం ప్రధానమని అన్నారు. ఇంత కీలకమైన రంగంలో పనిచేస్తున్న కార్మికులకు మాత్రం భద్రత లేని బతుకులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందుల్లో గడపాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం.చేశారు. లారీ జీపు కారు ఆటో ప్రైవేట్ స్కూల్ బస్ అంబులెన్స్ హార్వెస్టర్ రోలర్, హిటాచి తదితర రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు వెల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి ప్రమాద బీమా ,పెన్షన్, పిఎఫ్, ఈఎస్ఐ, బ్యాంకు రుణాల లాంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. 2019నూతన మోటార్ వాహన చట్టం పేరుతో ట్రాన్స్పోర్ట్ కార్మికుల పైన చాలాన్లు ఫైన్స్ పేరుతో విపరీతమైన భారాలు మోపుతున్నారని తెలిపారు. కేరళ రాష్ట్రం తరహా సవారి యాప్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 4వ తేదీన మిర్యాలగూడకు రానున్న ఈ యాత్రలో ట్రాన్స్పోర్ట్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వీరయ్య, పి శ్రీకాంత్, రాష్ట్ర నాయకులు వీఎస్ రావులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు తిరుపతి రామ్మూర్తి, నాయకులు పాపిరెడ్డి, ఆయా యూనియన్ నాయకులు ఎండి వసీం,జి శ్రీనివాస్ రెడ్డి గడ్డం వెంకన్న, అశోక్ ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ఐద్వా జాతీయ మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

కేరళలో జరగనున్న ఐద్వా ఆల్ ఇండియా మహాసభల సందర్భంగా మిర్యాలగూడలో వన్ కే రన్ నిర్వహించారు. ఉదయం 6 గంటలకు ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఎదురుగా రన్ చేపట్టారు. ఐద్వా 2 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణలోని మీనా ఇంజనీరింగ్ కాలేజ్ దగ్గర వన్ కే రన్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా వేములపల్లి వైస్ ఎంపీపీ పాతూరి గోవర్దన మాట్లాడుతూ మహిళా సమస్యలపై గ్రామాలలో మహిళలను చైతన్యపరిచి ఉద్యమాలు చేపడతామన్నారు. ఈ మహాసభలకు ఐద్వా నాయకురాళ్లు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ ఉపాధ్యక్షురాలు కంచర్ల ఊర్మిళ, మహమ్మద్ బడా సాహెబ్ వాణి పూజ భవ్య నాగమణి శ్వేత పాల్గొన్నారు



మిర్యాలగూడ



చిట్యాల

చిట్యాల టౌన్ : ఐద్వా మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ శనివారం చిట్యాల పట్టణంలో ఐద్వా ఆధ్వర్యంలో వన్ కే రన్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్ట సరోజ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువులు ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈనెల 6 నుండి 9వ తేదీ వరకు కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం పట్టణంలో జరగనున్న ఐద్వా జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని ఈ వన్ కే రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు మహిళలకు కేటాయించాలని మహాసభల్లో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకురాలు కందుల అనిత, మారగొని తిరుమల, అవిశెట్టి శంకరయ్య పోకల వరాలు, జ్యోతి, లక్ష్మి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గుత్త అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- భారీగా తరలి వచ్చిన అభిమానులు

నవతెలంగాణ- నల్లగొండ

తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు, గుత్తా వెంకటరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్, టిఆర్ఎస్ యువ నాయకుడు గుత్తా అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం జిల్లా కేంద్రంలోని గుత్తా సుఖేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో అభిమానులు బంధువులు కార్యకర్తల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో అమిత్ రెడ్డి ఆయన భార్య ఇద్దరు రక్తం దానం చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని లెప్రసీ ఆసుపత్రి నందు రోగులకు అన్నదానం నిర్వహించారు. సందర్భంగా లెప్రసీ ఆసుపత్రి మౌలిక సదుపాయ కోసం గుత్తా సుఖేందర్రెడ్డి గతంలో ఇచ్చిన హామీ మేరకు పుట్టినరోజు సందర్భంగా అమిత్ రెడ్డి 3 లక్షల చెక్కులు ఆసుపత్రికి అందజేశారు. పుట్టినరోజు సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, జెడ్పి టిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ పాశం రామ్ రెడ్డి, జెడ్పి వైస్ చైర్మన్ ఈరిగి పెద్దులు, కనగల్ జడ్పిటిసి చెట్ల వెంకటేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, కౌన్సిలర్లు, అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్త అమిత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆయన అభిమానులు మరియు బి ఆర్ ఎస్ నాయకులు పుర పట్టణంలో స్థానిక కనకదుర్గ



సెంటర్లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకల్లో గుత్త అమిత్ రెడ్డి విచ్చేసి అభిమానులు కార్యకర్తలు ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు అనంతరం ఆయనకు కేక్ తినిపించి ప్రత్యేక బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి ,కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తేరేటిపల్లి హనుమంతు, గుండెబోయిన సైదులు ప్రొద్దుటూరు శ్రీనివాసులు, షీలా సత్యనారాయణ ,కాకులారాపు బొర్రారెడ్డి, గంటా శ్రీనివాసరెడ్డి ,పలు గ్రామాల నాయకులు పుర పట్టణ నాయకులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి కొండంత భరోసా

నవతెలంగాణ -దేవరకొండ/చింతపల్లి

పేదింటి ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి కొండంత భరోసా అని దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చింతపల్లి మండలానికి చెందిన 93మందికి రూ.93లక్షల కల్యాణ లక్ష్మీ చెక్కులను, చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కల్యాణ లక్ష్మీ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు సంక్షేమ పథకాల పితామహుడని ఆయన కొనియాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకాలు పేదింటి ఆడబిడ్డలకు కొండంత భరోసా ఇస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్,చింతపల్లి జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్య సాగర్,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గుర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, ఎల్లంకి అశోక్,ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం,దండేకార్ లలితమోహన్,యం.డి ఖాలేద్,మెతరి ఏసు,బోడ్డుపల్లి కష్ణ,ఆలంపల్లి వెంకటయ్య,సిమర్ల శ్రీను యాదవ్,అరేకంటి మురళీ పాల్గొన్నారు.



పరామర్శ

నవతెలంగాణ -చివ్వెంల

మండలంలోని వట్టి ఖమ్మంపహాడ్ గ్రామానికి చెందిన యెహెూవా ఈరే చర్చి వ్యవస్థాపకులు శనివారం గోగుల రాములు మరణించారు. ఆయన మృతదేహానికి బీఆర్ఎస్ జిల్లా నాయకులు రౌతు నరసింహారావు, సూర్యాపేట బాప్టిస్ట్ చర్చి సంఘ కాపరి ప్రభుదాస్ నివాళులర్పించారు. గోగుల రాములు గత 40 సంవత్సరాలుగా గ్రామంలో రాజకీయాల్లో కీలక భూమిక పోషించి మూడుసార్లు వార్డు మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన మరణం బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని రౌతు నరసింహా రావు అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలకొండ కరుణ, బీజేపీ మండల అధ్యక్షుడు పేరాల లక్ష్మణరావు, వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

3

ఆదివారం 01 జనవరి 2023

ముందస్తు అరెస్టులను ఖండించాలి

నవతెలంగాణ-చిలుకూరు

టిఆర్ఎస్ ప్రభుత్వం పోలీసులతో ముందస్తు అరెస్టులు చేయించడం అన్యాయమని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ కె సొందుమియా అన్నారు. శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, యూత్ కార్యకర్తలను ప్రగతి భవనం ముట్టడికి వెళ్లకుండా చిలుకూరు పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన పోలీసు రిక్రూట్మెంట్లో ఎక్కువగా నియమ నిబంధనలు విధిస్తున్నారని విద్యార్థులను ఎక్కువ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యూత్ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఈ క్రమంలోనే ప్రగతి భవనం ముట్టడికి వెళ్లకుండా టిఆర్ఎస్ ప్రభుత్వం అరెస్టు చేయించడం అన్యాయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎడవెల్లి పుల్లారావు, యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి దొంతగాని నరసింహారావు, రఫీ, చిరంజీవి పాల్గొన్నారు

రాష్ట్ర ప్రజల సుభిక్షమే సీఎం కేసీఆర్ సంకల్పం

- రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు : మంత్రి జగదీశ్‌రెడ్డి



నవ తెలంగాణ-సూర్యాపేట

యావత్ తెలంగాణా సమాజం సుభిక్షంగా ఉండాలి అన్నదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిందే తడవుగా అందుకు అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేసి విజయవంతం అయ్యిందని ఆయన కొనియాడారు. నూతన సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణా ఉద్యమం ప్రారంభించిన రోజున రూపొందించిన ఎజెండా 2014 ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టి అధికారంలోకి రాగానే అమలు పరిచిన చరిత్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దని ఆయన తెలిపారు. ప్రజలు నూతన సంవత్సరంలో తీసుకోబోయే నిర్ణయాలు వారి వారి అభ్యున్నతికి దోహదపడలని ఆకాంక్షించారు.



నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

నవతెలంగాణ -తుంగతుర్తి

2023 ప్రజల ఆనందాల సంవత్సరం కావాలని,ప్రతి ఇంటా నూతన సంవత్సరంలో,సుఖ సంతోషాలు వెల్లువిజయాలని,సంపద సమృద్ధి కలగాలని తుంగతుర్తి ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ఆకాంక్షించారు.2014 సంవత్సరం నుండి తనపై చూపిన విశేషమైన ప్రేమాభిమానాలు,ఆదరణకు ప్రజానీకానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ ప్రజల ప్రోత్సాహం సహకారంతో 8 సంవత్సరాలలో నియోజకవర్గంలో అనితర సాధ్యమైనటువంటి అభివృద్ధిని సాధించినట్లు తెలిపారు.అభివృద్ధికి ఆమడ దూరంలో నిత్యం పగలు ప్రతీకారాలతో ఉండే నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేశానని అన్నారు.ప్రతి నూతన సంవత్సరం కొత్త అవకాశాలను కల్పిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. గత అనుభవాలను నెమరువేసుకుంటూ పొరపాట్లకు తావు లేకుండా నూతన ఆలోచనలతో ప్రజలంతా ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ సారాధ్యంలోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు దీవెనలు ఎల్లప్పుడూ ఇదే విధంగా అందిస్తారని ఆశిస్తూ నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



బీఆర్ఎస్‌లో చేరిక

నవ తెలంగాణ-మద్దిరాల

జిల్లా రైతు బందుసమితి అధ్యక్షుడు ఎస్.ఏ రజాక్ ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిశోర్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ చేస్తున్న అభివద్ధి పనులకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నట్లు వారు తెలిపారు. చేరిన వారిలో పాక సోమలింగం , పాక సంజీవ , పాక సురేష్ , రాంపాక ముత్తయ్య, గజ్జి ఉపేందర్,బత్తుల మల్లయ్య, బత్తుల రమేష్, భూతం మహేష్, వల్లపు సందీప్ లు వారిని ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వడ్డాణం మధుసూదన్, ఉప సర్పంచ్ మల్లాల నర్సయ్య, గూడ వెంకట్ రెడ్డి,పాలబిందెల శ్రీను,భూతం సాయిలు, వల్లపు రమేష్ , వల్లపు నరేష్ పాల్గొన్నారు

కర్ణకోటి శివాజీ వర్ధంతి సభ



నవతెలంగాణ- కోదాదరూరల్

సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కర్ణకోటి శివాజీ ఆశయాలు సాధించాలి అని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎం ముత్యాలు అన్నారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో కర్ణకోటి శివాజీ ఏడవ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. పట్టణంలో కమ్యూనిస్టు పార్టీని నిర్మాణం చేయడంలో ముఖ్యపాత్ర వహించారని, పట్టణంలో స్థానిక సమస్యల పైన, ప్రజా సమస్యల పైన అనేక ఉద్యమాలు చేసి నిరంతరం కమ్యూనిస్టు పార్టీని ముందుకు తీసుకెళ్లే వారని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ నాయకులు చనిపోతే వారి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త వారి వర్ధంతు లు నిర్వహించుకొని వారిని స్మరించుకుంటారని వారి త్యాగాలు వథా కావని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ కమిటీ సభ్యులు వి రంగారావు, దాసరి శ్రీనివాస్, కర్ణకోటి నవీన్, షేక్ రెహ్మాన్, వి నారాయణ, నక్క గోపి,గంట నాగరాజు, ఎన్ పాపాచారి, వీరాంజనేయులు, కుమారి, వెంకన్న పాల్గొన్నారు.



న్యూ ఇయర్ వేడుకల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

నూతన సంవత్సరం వేడుకలు జరుపుకునేటప్పుడు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ శివకుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేడుకలు నిర్వహించుకునే వారు మద్యం మత్తులో న్యూసెన్స్ చేయవద్దని, ఇతరులకు ఇబ్బందులు కలిగించవద్దని, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని కోరారు. ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

క్రీడా కారుడికి ఆర్థిక చేయూత

నవతెలంగాణ - నిడమనూరు

ఈనెల 7 నుండి 8 వరకు అస్సాం రాష్ట్రం లోని గుహాటి లో జరగబోయే 57వ నేషనల్ క్రాస్ కంట్రీ ఛాంపియన్ షిప్ పోటీలకు మండలం లోని ముకుందా పూరం గ్రామానికి చెందిన ధనుష్ ఎంపికయ్యారు. తమ గ్రామానికి చెందిన యువకుడు జాతీయ పోటీలకు ఎంపికైన విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన పటాన్ చెరువు సీఐ వేణుగోపాల్ రెడ్డి శనివారం ధనుష్ ను హైదరాబాద్ పిలిపించి అభినందించారు. దనుష్ అస్సాం వెళ్ళడానికి అవసరమైన ప్రయాణ టికెట్ లు బస చేసేందుకు అవసరమైన హెూటల్ వసతులను అయన ధనుష్ కి ఏర్పాటు చేసి జాతీయ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి సొంత రాష్టానికి మంచి పేరు తేవాలని సూచించారు.

యోహానుకు నివాళులు

చివ్వెంల : నడిగూడెం మండల కేంద్రంలోని బేతెస్ద ప్రార్ధన మందిరం పాస్టర్ దనికొండ యోహాను శుక్రవారం మరణించారు. శనివారం జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బిషప్ డా దుర్గం ప్రభాకర్ కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో చార్లెట్ హెూం వ్యవస్థాపకులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు, ట్రినీటి హై స్కూల్ ప్రిన్సిపాల్ డా. ముల్లంగి జాకబ్ రాజు, నడిగూడెం మండలం పాస్టర్స్ అధ్యక్షులు పాస్టర్ కాసాని యేసురత్నం,తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు కరాటే బెల్టులు ప్రదానం



నవతెలంగాణ- కోదాదరూరల్

పట్టణంలోని గణేష్ నగర్ లో శ్రీ చైతన్య స్కూల్ పాఠశాల ఆవరణలో కరాటే ఛాంపియన్ షిప్‌లో విజేతలకు సర్టిఫికెట్లు, కరాటే బెల్టు ల ను మున్సిపల్ చైర్ పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు కరాటేలో ఉత్తమ శిక్షణ ఇస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో విజేతలుగా నిలుపుతున్న సుమన్ షాటో ఖాన్ కరాటే అకాడమీ జిల్లా అధ్యక్షులు కొండపల్లి క్రాంతి కుమార్ అభినందనీయులని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు మనోధైర్యం కల్పించే మార్షల్ ఆర్ట్స్ క్రీడలు నేర్చుకోవాలన్నారు. కరాటే మాస్టర్ క్రాంతికుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 11న హైదరాబాదు కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫస్ట్ ఇంటర్నేషనల్ మెమోరియల్ అకాడమీ సెల్ఫ్ డిఫెన్స్ మెటీరియల్ ఆర్ట్స్ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన ఛాంపియన్ షిప్ పోటీల్లో కోదాడ విద్యార్థులు బంగారు, వెండి, మెడల్స్ సర్టిఫికెట్లు సాధించారన్నారు. కటాస్ విభాగంలో విజేతలు గా సాయి సాత్విక్, కరుణ్ కుమార్, ఫైటింగ్ విభాగంలో ఎండి సర్వనుదీన్, బి చక్రవర్తి, పి ప్రణీత్, నివేద్ రెడ్డి,ఎల్లో బెల్ట్ లు పొందారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్ కర్రి శివ సుబ్బారావు , రమేష్ రామస్వామి, రాము, విజయ భాస్కర్, హెరిటేజ్ డిపార్ట్మెంట్ సతీష్ రెడ్డి, వీరేందర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కమ్యూనిజం ద్వారానే సమానత్వం

- గూడెపు లక్ష్మీనర్సయ్య సంతాప సభలో జూలకంటి





నవతెలంగాణ - గరిడేపల్లి

కమ్యూనిజం ద్వారానే సమానత్వం సాధ్యమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని కీతవారిగూడెంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకుడు గూడెపు లక్ష్మీ నరసయ్య సంతాప సభలో శనివారం ఆయన మాట్లాడారు. ప్రజాసేవే మంచిదని నమ్మి కమ్యూనిజం ద్వారానే ప్రజలందరూ సమానంగా జీవిస్తారని, సమ సమాజం బాగుండాలంటే ఎర్రజెండా ద్వారానే సాధ్యమని నమ్మిన వ్యక్తి లక్ష్మీ నరసయ్యని కొనియాడారు. ప్రజలందరికీ కూడు, గుడ్డ , విద్యా ఉద్యోగం సమాన హక్కులు రావాలంటే ఎర్రజెండా ద్వారానే ఇది సహజ పడుతుందని తెలిపారు. లక్ష్మీనరసయ్య తనతో పాటు తన కుటుంబాన్ని ఎర్రజెండా మార్గంలో నడిపిన గొప్ప వ్యక్తి అని అన్నారు. పేదలకు ఏ కష్టం వచ్చినా నేనున్నానంటూ అండగా నిలిచిన గొప్ప వ్యక్తి అన్నారు. తన జీవితాంతం ఎర్రజెండా కోసం సైనికుడిగా పనిచేశారని కొనియాడారు. అనంతరం ఆయన చిత్ర పట్టానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామంలో కొంతకాలంగా ఆనారోగ్యంతో బాధపడుతున్న ఎడవెల్లి కోటిరెడ్డి జాన్‌రెడ్డి వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి షేక్ యాకూబ్ , జిల్లా కమిటీ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, జుట్టుకొండ వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ జ్యోతి రామారావు, ఎంపీటీసీ చాందిమియా, మాజీ సర్పంచ్ సంక బుడ్డి నర్సయ్య ,దుగ్గి బ్రహ్మం, జక్కుల వెంకటేశ్వర్లు, బొమ్మ కంటి వెంకయ్య, మీసాల మట్టయ్య, ఎస్ కె వలీ, జుట్టు కొండ మట్టయ్య, వెంకటాచారి, శ్రీనివాస్ బంగారు శీను, రాచమల్ల రామస్వామి, రాయిరాల శీను పాల్గొన్నారు

దామినేని సుభాష్ చంద్రబోస్ 39వ వర్ధంతి



నవతెలంగాణ -నేరేడుచర్ల

పట్టణ కేంద్రంలోని సీపీఐ(ఎం) కార్యాలయం అరి బండి భవన్లో దామినేని సుభాష్ చంద్రబోస్ 39వ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పారే పల్లి శేఖర రావు పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేరేడుచర్ల పట్టణంలో పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన దామినేని సుభాష్ చంద్రబోస్ 1998లో రోడ్డు ప్రమాదంలో మరణించారన్నారు. అతని కృషివలనే పట్టణంలో పార్టీ ప్రజలకు అందుబాటులో ఉంటూ పట్టణ వ్యాప్తంగా విస్తరించిందన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కుంకు తిరుపతయ్య నీలా రామ్మూర్తి సట్టు శ్రీను తాడోజు శ్రీను సుందరయ్య గోపయ్య తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలని డిప్యూటీ డీఎం అండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఎండి నిరంజన్, జిల్లా కీటక జనిత వ్యాధుల నియంత్రణాధికారి డాక్టర్ సాహితి అన్నారు. శనివారం అమరవరంలో ఏర్పాటైన వైద్య శిభిరాన్ని సందర్శించి వారు మాట్లాడుతూ ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించడంతో పాటు వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా శుభ్రమైన తాగునీరు, వేడి వేడి ఆహార పదార్థాలను మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీటి కుంటలను పూడ్చి వేయడం ద్వారా దోమలు వ్యాపించే వ్యాధులను కూడా అరికట్టవచ్చునని ప్రతి శుక్రవారం తప్పకుండా డ్రైడేను పాటించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రశాంత్, సబ్ యూనిట్ అధికారులు,



శ్రీనివాసరాజు, అంజయ్య, మండల ఆరోగ్య విస్తర్ణ అధికారి గజగంటి ప్రభాకర్,, ఆరోగ్య కార్యకర్తలు, రామకృష్ణ, శ్రీనివాస, విజయ, వరలక్ష్మీ, విజయలక్ష్మీ, అలివేలు, మంగ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కనీస మద్దతు ధర గ్యారంటీ చట్టం చేయాలి

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

రైతు పంటలన్నిటికి స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించి, మద్దతు ధరల గ్యారంటీ చట్టం వెంటనే చేయాలని ఏఐకెఎస్ రాష్ట్ర నాయకులు బాణాల వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం అధ్వర్యంలో సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి ఏఓ శ్రీదేవీ కి డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం వ్యవసాయ పంటలకు మద్దతు ధర ఇస్తామని బీజేపీ తన ఎన్నికల ప్రణాళికలో చేర్చి ,ప్రచారం చేసి,అధికారంలోకి వచ్చాక రైతులను మోసం చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయాన్ని ,రైతులను ఆదుకోకుండ విస్మరిస్తున్నారు. తక్షణమే స్వామినాథన్ కమిషన్ సిఫారసు ప్రకారం వ్యవసాయ



పంటలకు మద్దతు ధర నిర్ణయించి, మద్దతు ధర గ్యారంటీ చట్టం వెంటనే చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలోఆ సంఘం రాష్ట్ర నాయకులు మట్టపల్లి అంజయ్య, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, రైతు సంఘం నాయకులు వీరయ్య, వీరబాబు, శంబయ్య, లక్ష్మణ్, వెంకన్న,కష్ణ పాల్గొన్నారు.

ఎండీఆర్ హైస్కూల్ నందు నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ- హుజూర్‌నగర్‌రూరల్

హుజూర్‌నగర్‌లోని యండీఆర్ హైస్కూల్ నందు శనివారం నూతన సంవత్సర వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో యండిఆర్ స్కూల్ అధినేత మేరెడ్డి దామోదర్‌రెడ్డి విద్యార్థులనూ ఉద్దేశించి మాట్లాడుతూ అందరూ భాగా చదివి ఉత్తమమైన భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు. హుజూర్‌నగర్‌లో 40 సంవత్సరాల పైబడి విద్య సమస్థలను ఎంతో అభివృద్ధి పదంలో నడిపిస్తున్నాని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి యండిఆర్ స్కూల్ ప్రిన్సిపాల్ యస్ భూపాల్‌రెడ్డి మాట్లాడుతూశ్రీ విద్య సంవత్సరం నుండి విద్యార్థులపై ప్రత్యేకంగా శ్రద్ద తీసుకుని వారిని అభివృద్ధి వైపు నడిపిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ నర్సిరెడ్డి , ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

యువజనుల పక్షాన పోరాడితే జైల్లో పెడతారా : ఎన్ఎస్‌యూఐ

నవతెలంగాణ -తుంగతుర్తి

యువజన కాంగ్రెస్ నాయకుల అరెస్టులు అప్రజాస్వామిక మని ఎన్ ఎస్ యు ఐ నియోజకవర్గ అధ్యక్షులు కొండ నాగరాజు అన్నారు. శనివారం యువజన కాంగ్రెస్ పిలుపు మేరకు రాష్ట్రంలో ఎస్సై కానిస్టేబుల్ ఉద్యోగ నోటిఫికేషన్ లో జరుగుతున్న అవకతవకలపై ప్రగతి భవన్ ముట్టడికి పిలుపు ఇచ్చిందని, దీనిలో భాగంగా తుంగతుర్తి యువజన కాంగ్రెస్ నాయకులు వీరబోయిన గంగరాజు, ఎస్ కే సయ్యద్, వీరబోయిన రంగన్న, ఉప్పుల రాంబాబు, యాకయ్య లను ఎస్సై డానియల్ కుమార్ ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పండ్లు పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ జన్మదిన సందర్భంగా ఉచిత షుగర్ క్యాంప్, బిపి చెకప్ క్యాంప్ నిర్వహించారు. రోగులకు పండ్ల, బ్రెడ్లు పంపిణీచేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు జలగం రామచంద్రయ్య గౌడ్ మాట్లాడుతూ లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ వివిధ సేవలలో పాల్గొని ఇటు డాక్టర్ గా అటు లయన్ మెంబర్ గా తొర్రూరు పరిసర ప్రజలకు ఎన్నో సేవలు అందించిన మహానీయుడు, ఈ కార్యక్రమంలో కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాధికారి డాక్టర్ సురేష్ కుమార్ యాదవ్, లయన్స్ క్లబ్ సభ్యులు సోమేశ్ ల్యాబ్, లయన్ బన్నారీ నరసయ్య, గణేష్, లయన్ నలిన్ కుమార్ మరియు పాల్గొన్నారు. కార్యక్రమంలో 25 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించారు.



న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపిన మేరీ మదర్ పాఠశాల ప్రిన్సిపాల్, మేనేజర్

నవతెలంగాణ-తుంగతుర్తి



మండల ప్రజలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, శ్రేయోభిలాషులకు,మేరీ మదర్ పాఠశాల విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బందానికి పాఠశాల ప్రిన్సిపాల్ మేరీ విజ్జి, మేనేజర్ అలేసియా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త ఆకాంక్షలతో ఉత్సాహంగా కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యులందరితో ఆనందంగా ఉండేలా భగవంతుడిని ప్రార్థించామని, ప్రజలు కోరుకున్న ప్రయత్నాలు ఫలించాలని ఆకాంక్షించారు. గత జ్ఞాపకాలను నెమరువేస్తూ కొత్త ఆశలకు ఊపిరి పోస్తూ నూతన అభ్యుదయాన్ని ఆకాంక్షిస్తూ రాబోతున్న కొత్తసంవత్సరం, మధురక్షణాలు ఎన్నో అందించాలని సమస్త ప్రజానీకానికి, విద్యార్ధిని విద్యార్థులకు ప్రజాప్రతినిధులకు మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

పండ్లు పంపిణీ

నవతెలంగాణ-చివ్వెంల



బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు వికలాంగుడైన తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి తనదైన ముద్రను వేసుకున్న నేంద్ర మల్లారెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా దురాజ్‌పల్లి లోని మానసిక వికలాంగుల ఆశ్రమంలో నిరుపేదలకు భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో శనివారం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ మాట్లాడుతూ వికలాంగుడైనా తెలంగాణ ఉద్యమంలో వైకల్యాన్ని సైతం లెక్కచేయకుండా పనిచేశారన్నారు. ఉద్యమ సమయంలోను మంత్రి జగదీష్ రెడ్డి, ఎమ్మెల్యే కిషోర్ కుమార్ సారథ్యంలో అనేక ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర పోషించారన్నారు. నేంద్ర మల్లారెడ్డి సేవలను ప్రభుత్వ పెద్దలు గుర్తించి ఆయనకు పార్టీలో, ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు, జిల్లా ఉపాధ్యక్షులు మున్న మధు యాదవ్, పేర్ల సోమయ్య యాదవ్, కొండ సైదులు యాదవ్, రాష్ట్ర నాయకులు గుణగంటి వెంకటేశ్వర్లు గౌడ్, సురుగు ఉప్పలయ్య గౌడ్, జిల్లా నాయకులు విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం నరేష్ రెడ్డి, జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కుర్ర గోపి, నాయకులు బిక్షం రెడ్డి పాల్గొన్నారు.

యానాల వీరారెడ్డి ఆశయ సాధనకు పోరాడుదాం

నవ తెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

యానాల వీరారెడ్డి ఆశయ సాధనకు పోరాడాలని పీడీయస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి లు అన్నారు. పీడీయస్‌యూ ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు యానాల వీరారెడ్డి 32వ వర్ధంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో దోపిడీ అసమానతలకు వ్యతిరేకంగా, కుల మత రహిత సమాజం కోసం కామ్రేడ్ యానాల వీరారెడ్డి పోరాటాలు చేశారని గుర్తు చేశారు. పాలకులు విద్యారంగాన్ని పూర్తిగా గాలికి వదిలి పేద, బడుగు,బలహీన వర్గాల విద్యార్థులను ఉన్నత చదువులకు దూరం చేసే కుట్రలను పన్నుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు దనుష,మనీషా, రాణి,సోనియా,రాజు, శివ, వంశీ, మురళి, కష్ణ, జీవన్ ఈశ్వర్, చందు, మణికంఠ పాల్గొన్నారు.

వరిలో సమగ్ర సస్యరక్షణ చర్యలపై అవగాహన

నవతెలంగాణ-చివ్వెంల

మండల కేంద్రంలో లయోలా అకాడమీ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్ హైదరాబాద్ విద్యార్థినిలు శనివారం మండల కేంద్రంలో వరి పంటలో సమగ్ర సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ రబి సీజన్లో వరి పంటను సాగు చేసే రైతులు ముందుగా భూసార పరీక్షలు చేయించుకోవాలని, సారాన్ని బట్టి తగిన మోతాదులో ఎరువులను వాడాలని సూచించారు. భూసార పరీక్షలు చేయించుకోవడం వలన అధిక దిగుబడి పొందవచ్చు అని తెలిపారు. వరి పంటకు సంబంధించిన పలు విషయాలు పై విద్యార్థులు రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతులు స్టాలిన్, సులేమాన్, వేముల భద్రయ్య, శ్రీను, ఇర్మియ, అమ్మయ్య, విద్యార్థినిలు మహేశ్వరి, ప్రవళిక, ప్రవళిక,సౌమ్య, శరణ్యవర్ష రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ -తిరుమల సాగర్

మండల కేంద్రంలోని గ్రేట్ వే ,చైతన్యపాఠశాలలో శనివారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ బ్రహ్మచారి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు వచ్చే సంవత్సరం ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ఆ లక్ష్యాన్ని సాధించే విధంగా ముందుకు వెళ్లాలని అన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రు లకు శ్రేయోభిలాష లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. న్యూ ఇయర్‌కు స్వాగతం పలుకుతూ విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ చారి ,కరస్పాండెంట్ బాలకష్ణ ,ఉపాధ్యాయులు వెంకటరెడ్డి ,యాదగిరి ,అంజి ,శరణ్య ,శ్రీలత ,సరిత ,శోభ ,మంజుల, మోక్ష , పరమేష్,నగేష్ ,అశోకోల్గొన్నారు.

బియ్యం పంపిణీ

నవతెలంగాణ- ఆలేరుటౌన్

మండల కేంద్రానికి చెందిన గువ్వ నాగ, సిల్క్ నగర్‌కు చెందిన శ్రీరాముల రామలింగం ఇటీవల మృతిచెందారు. మృతుల కుటుంబాలను శనివారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య పరామర్శించి 50కిలోల చొప్పున బియ్యం పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎంఏ ఎజాస్, మాజీ ఎంపీటీసీ ఎండీ జైనుద్దీన్, వల్లపు ఉప్పలయ్య,అంగిడి ఆంజనేయులు, కర్రె అజయ్, పర్రె నరేష్, ద్వారపు శంకర్, సుంకరి విక్రమ్, రాపోలు విక్రమ్ , ఎండి బాబా ,జావిద్‌పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గేదె మృతి

భువనగిరిరూరల్ : విద్యుద్ఘాతంతో గేదె మృతిచెందిన సంఘటన శుక్రవారం రాత్రి మండలంలోని నాగిరెడ్డి పల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగింది. గ్రామానికి చెందిన జక్కా రాజిరెడ్డి కి గేదె ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ వద్ద వైరు తగిలి మృతిచెందింది. గేదే విలువ సుమారుగా రూ.75000 ఉంటుందని రెతు తెలిపారు.

ఎంపీడీవో కార్యాలయంలో న్యూఇయర్‌వేడుకలు

నవ తెలంగాణ-భువనగిరి రూరల్

నూతన సంవత్సర వేడుకలను ఎంపీడిఓ కార్యాలయంలో శనివారం ఎంపీపీ నారాల నిర్మల వెంకటస్వామి యాదవ్ కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2023 నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుత్తా నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ రాంపల్లి కష్ణ, ఉపాధి హామీ ఎపిఓ బాలస్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు రాజమణి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.



మహిళా ఉత్పత్తుల కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

వివిధ సెక్టార్ల కింద మహిళా ఉత్పత్తిదారులు తమ వస్తువులను విక్రయించేందుకు, వాటికి మంచి మార్కెట్ సౌకర్యం కల్పించి చేయూతనందించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నూతనంగా కేంద్రాన్ని నిర్మించడం జరుగుతున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. శనివారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న కేంద్రాన్ని పరిశీలించారు. వివిధ సెక్టార్ల కింద మహిళా ఉత్పత్తిదారులు తాము పండిస్తున్న ఉత్పత్తులు, తయారు చేసే వస్తువులను నేరుగా అమ్ముకునేందుకు, వాటికి మార్కెట్ సౌకర్యం కలిగించి చేయూతనందించేందుకు ఈ కేంద్రం ఒక ప్లాట్ ఫామ్ గా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి.హెచ్. కష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి మందడి ఉపేందర్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ డీఈ గిరిధర్, కాంట్రాక్టర్ కె జంగయ్య యాదవ్ పాల్గొన్నారు.

హామీలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ -ఆలేరు రూరల్

రైతులకు కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మంగ నరసింహులు అన్నారు. శనివారం మండలంలోని పటేల్ గూడ గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కనీస మద్దతు ధరల చట్టం చేయాలని, విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించాలని, రైతుల రుణాలను



ఏకకాలంలో రుణమాఫీ చేయాలని సూచించారు వ్యవసాయ కూలీలకు చేతి వృత్తుల వారికి నెలకు 5000 రూపాయలు పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్ నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పిక్క గణేష్, సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్ ,మాజీ సర్పంచ్ జూకంటి పోలు. గ్రామ కార్యదర్శి వాలి, పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ ,మండల కమిటీ సభ్యులు బండ శ్రీనివాస్, భాస్కర్ ,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర సంబరాలు

నవతెలంగాణ -చింతపల్లి

మండలంలోని కురుమేడి గేట్ ఎంపీపీ ఎస్ పాఠశాలలో శనివారం ఘనంగా నూతన సంవత్సర సంబరాలను జరుపుకున్నారు. హెచ్ఎం జ్యోతిలక్ష్మి విద్యా కమిటీ చైర్మన్ కురుమేటి పెద్దిరాజు విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ,ఉపాధ్యాయులు చంద్ర కుమారి, ,దీవ, నరసింహ ,వరదాచార్యులు ఎస్ఎంసి చైర్మన్ కురుమేటి పెద్దిరాజు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి

నవతెలంగాణ -భూదాన్ పోచంపల్లి

మున్సిపల్ కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం కమిషనర్ భాస్కర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు నెలలు గడిచిన తర్వాత ఒకసారి నెల వేతనం కార్మికులకు చెల్లిస్తున్నారన్నారు. అలా కాకుండా ప్రతినెల కార్మికులకు పెండింగ్ లేకుండా వేతనాలను ఇవ్వాలని రెండు నెలలకు ఒకసారి వేతనాలు రావడం వల్ల కార్మికులు కుటుంబాలు గడవాలంటే అప్పు చేసి కుటుంబాలను పోషించాల్సి వస్తోందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికులకు ప్రతినెలా 5వ తేదీలోపు



వేతనాలు ఇవ్వాలని, దుస్తులు సబ్బులు ,నూనె ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యుడు కుక్క బాలయ్య ,కార్మికులు హరికృష్ణ, గిరిబాబు,శంకర్, ముతమ్మ, జంగయ్య, శంకరమ్మ, బుచ్చమ్మ, బాలస్వామి, రాజు, నరేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ కార్యాలయానికి తాళం వేసి నిరసన



నవతెలంగాణ- వలిగొండ

వలిగొండ గ్రామ పంచాయతీకి విద్యుత్ కార్యాలయం నుండి రావాల్సిన పన్నులు రూ.568000 కొన్నేండ్లుగా కట్టడంలేదని శనివారం గ్రామ పాలక వర్గం అందరూ కలిసి వలిగొండ విద్యుత్ సబ్ స్టేషన్‌కు వెళ్లి సబ్ స్టేషన్ కు తాళం వేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బోల్ల లలిత శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ఇండ్ల విద్యుత్ బిల్లులు ఒక నెల చెల్లించకుంటే కరెంట్ కట్ చేస్తారన్నారు. గ్రామ పంచాయతీ విద్యుత్ బిల్లులు ప్రతి నెలా అధికారులు వచ్చి వసూలు చేసుకుపోతారన్నారు. గతంలో గ్రామ పంచాయితీ బిల్లు ఒకనెల కట్టలేదని కరెంట్ ఆపి వేసిన సంఘటనలు ఉన్నాయన్నారు, ఒక నెలా బిల్లు పెండింగ్ ఉంటే కరెంట్ కట్ చేయడానికి కూడా వెనుకాడరు కానీ గ్రామ పంచాయితీకి కట్టాల్సిన బిల్లు లక్షల్లో ఉన్నా విద్యుత్అధికారులు ,ప్రభుత్వం మాత్రం స్పందించడం లేదన్నారు. దీనికి నీరసనగా పాలక వర్గం అంత కలిసి విద్యుత్ సబ్ స్టేషన్ కు తాళం వేసి నిరసన తెలిపామన్నారు. వెంటనే రూ.568000 చెల్లించి గ్రామాబివృద్ధికి పాటు పడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బోల్ల లలిత శ్రీనివాస్,ఉప సర్పంచ్ మైసోల్ల మచ్చగిరి ,వార్డు సభ్యులు కుర్షిద్ , యాదగిరి ,పల్లర్ల సుధాకర్,స్వాతి,భత్తిని నిర్మల,బుంగమట్ల యాదలక్ష్మి,కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్లపై మౌనం వీడాలి

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

ఆలేరు నియోజకవర్గ కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్రూమ్ ఇండ్లను స్థానికంగా నివాసం వుంటున్న అర్హులైన నిరుపేదలను గుర్తించి వెంటనే పంపిని చేయాలని కోరుతూ మండల కేంద్రంలో శనివారం తహసిల్దార్ కార్యాలయం ముందు వైయస్సార్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.గతంలోలబ్దిదారులు, డబుల్ బెడ్ రూం ఇండ్ల కోసం ఇచ్చిన దరఖాస్తుల పరిశీలించి వాటిని కూడా పరిగణం లోకి తీసుకోవాలని, ఇప్పుడు మాత్రం ఆన్లైన్ దరఖాస్తులు మాత్రమే పరిగణ లోనికి తీసుకోవడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ రామకష్ణకు వినతి పత్రం అందజేశారు. డబుల్ బెడ్రూమ్ ఇండ్ల విషయంలో ప్రజల మధ్యనే లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయాలని పేర్కొన్నారు. అధికార టీఆర్ఎస్ పార్టీ పంపిణీలో జోక్యం



చేసుకోవద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గ్యార నరేష్,షేక్ జనిమియ,రగాళ్ళ విజయ్,గొల్లపల్లి ప్రసాద్, గ్యార. కుమారస్వామి, జంగిటి పురుషోత్తం, కొంపల్లి సందీప్, శ్రీరాముల నవీన్, లక్ష్మి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు తీర్మానాలు



నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

పురపాలక కేంద్రంలోని పలు అభివృద్ధి పనులకు శనివారం పలు తీర్మానాలు చేశారు. మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు సమస్యలను చర్చించారు. పురపాలక సంఘం నందు వివిధ వార్డులలో పట్టణ ప్రగతి నిధుల ద్వారా రూ. 20 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు, మున్సిపల్ సాధారణ నిధుల ద్వారా రూ.8 లక్షలతో ప్లాంటేషన్, మున్సిపల్ సాధారణ నిధుల ద్వారా రూ.5లక్షలతో మెయిన్ రోడ్డు డివైడర్ కి పెయింటింగ్, పట్టణంలో ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ ఏర్పాటు తీర్మానించారు. సర్వే నెంబర్.418 నందు గల స్థలాన్ని ఇస్తున్నందున, ఆ స్థలానికి బదులుగా వారికి జలాల్ పూర్ గ్రామం సర్వే నెంబర్.80 లో గల ప్రభుత్వ స్థలాన్ని తిరిగి ఇచ్చేందుకు తీర్మానించారు. పట్టణం లోని వార్డులలో చెత్త సేకరించటానికి స్వచ్ఛ ఆటోలకు గానూ నలుగురు డ్రైవర్లను తీసుకొని, వారి వేతనములు సంవత్సరమునకు రూ.5 లక్షల 76 వేలు చెల్లింపు చేసేందుకు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి , వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి కౌన్సిలర్లు దారెడ్డి మంజుల, కొంగరి కష్ణ పెద్దల చక్రపాణి గుండు మధు సామల మల్లారెడ్డి , భోగ భానుమతి , మోటే రజిత కుడికాల అఖిల, దేవరాయ కుమార్ , కో-ఆప్షన్ సభ్యులు జల్ది నర్సింహ , నుస్రత్ సుల్తాన, సయ్యద్ అజహర్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆయా,అటెండర్ పోస్టులు భర్తీ చేయాలి

నవతెలంగాణ -వలిగొండ రూరల్

పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఆయా వర్కర్లు, స్వచ్ఛ కార్మికులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు వెలిమినేటి సందీప్ డిమాండ్ చేశారు. వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తుర్కపల్లి గ్రామ పాఠశాలను సందర్శించిన అనంతరం ఆయన మాట్లాడుతూ 1వ తరగతి నుండి 8వ తరగతి వరకు ఉన్న తుర్కపల్లి పాఠశాలలో ఆయా వర్కర్ లేకపోవడంతో చిన్న చిన్న 1,2వ తరగతి విద్యార్థుల ఇబ్బంది అవుతుంది అని అన్నారు. అదేవిధంగా వంట కార్మికులకి రావాల్సి బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు వేముల జ్యోతిబాస్, నాయకులు విష్ణు, ఇమ్మానియల్, బట్టు భాస్కర్,యోగి పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా అరికట్టాలని వినతి

నవతెలంగాణ- బీబీనగర్

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని శనివారం నాడు బీబీనగర్ మండల లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి స్థానిక ఎస్సై సైదులు కు వినతి పత్రాన్ని అందజేశారు, సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలోని సూర్యాపేట, అంజి గూడెం, క్వారీలలో నుండి అక్రమంగా కొందరు ప్రభుత్వ ప్రాజెక్టుల పేరుతో ఇసుకను తరలిస్తున్నారని కావున వారిపై తక్షణమే చట్ట పరమైనచర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కాసులు మహేష్ గౌడ్, జంగయ్య గౌడ్, రాజుగౌడ్ , రవి ,మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

భువనగిరి రూరల్ ఎస్సై రాఘవేందర్ గౌడ్

నవతెలంగాణ -భువనగిరిరూరల్



భువనగిరి మండల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని భువనగిరి రూరల్ ఎస్ఐ హెచ్.రాఘవేందర్ గౌడ్ తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలో మూడు టీంలతో పెట్రోలింగ్, రెండు చెక్ పోస్టులు పెట్టి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు చేస్తున్నామన్నారు. మద్యం తాగి రోడ్లపై గొడవలు చేసిన, బైక్ మీద అకారణంగా తిరిగిన, వెంచర్లలో, బహిరంగ ప్రదేశాలలో , ఫామ్ హౌస్ లలో (తోటలలో) సౌండ్ సిస్టమ్స్ పెట్టినా, నిషేధిత మత్తు పదార్థాలు స్వీకరించినా, సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా తల్లితండ్రులు తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండి, ఎలాంటి క్రిమినల్ కేసులలో చిక్కుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.



సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ- ఆలేరుటౌన్

పట్టణకేంద్రంలో శ్రీ కనకదుర్గ ఆలయం వద్ద రోడ్డు గుంతల మయంగా మారింది. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మంజూరు చేసిన రూ.30 లక్షలతో శనివారం సీసీరోడ్డు నిర్మాణ పనులను చేపట్టారు. పనులను మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డు కౌన్సిలర్ భేతి రాములు, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, బి ఆర్ ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, ముదిగొండ శ్రీకాంత్ , నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఖిల్లాను సందర్శించిన విద్యార్థులు

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

పట్టణంలోని స్థానిక శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ విద్యార్థులు విజ్ఞాన వినోద యాత్రలో భాగంగా శనివారం భువనగిరి ఖిల్లాను సందర్శించినట్టు గైడర్ ఆవుల వినోద్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తోటకూర యాదయ్య యాదవ్, టీచర్లు రవీందర్ ,స్వప్న, కౌసల్య, భవ్య ,జోసెఫ్ పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- భువనగిరి రూరల్

గాడ్స్ హార్ట్ ఫర్ ది నేషన్స్ డైరెక్టర్ పిన్నింటి స్టాన్లీ శనివారం నూతన సంవత్సరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పిన్నింటి సరోజనా రెడ్డి కౌన్సిలర్ కోళ్ల గంగాధర్ , రిటైర్డ్ కోర్ట్ సూపరింటెండెంట్ మాటూరి బాలేశ్వర్ , బి ఎస్ పి రాష్ట్ర నాయకులు బట్టు రాంచంద్రయ్య సామాజిక వేత్తలు కాచారాజు జయప్రకాశ్ ,కొడారి వెంకటేష్, రాష్ట్ర స్థాయి గాయకుడు బానోత్ భాస్కర్ నాయక్ , తదితరులు పాల్గొన్నారు.

33వ రోజుకు నిర్వాసితుల దీక్షలు

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

బస్వాపూర్ రిజర్వాయర్లో ముంపునకు గురవుతున్న బిఎన్ తిమ్మాపురం గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహారదీక్ష శనివారం33వ రోజుకు చేరుకున్నాయి. వంటావార్పుతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పిన్నం లతా రాజు, ఎంపిటిసి ఉడుత శారదా ఆంజనేయులు యాదవ్, ఉప సర్పంచ్ ఎఢ్ల దర్శన్ రెడ్డి, రావుల నందు, పన్నీర్ బాలరాజు, పిన్నం ధనరాజ్, కుసుమ పుండరికం, దొంకేన సాయి, మెడబోయిన హరనాథ్, తదితరులు పాల్గొన్నారు.



కార్మికురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ - చౌటుప్పల్ రూరల్

మండలంలోని మందోళ్ళగూడెం గ్రామ పంచాయతీ కార్మికురాలు నిలికొండ వెంకమ్మ ఇటీవల మరణించింది. ఆమె కుటుంబానికి గ్రామపంచాయతీ పాలకవర్గం రూ.30వేల ఆర్థిక సహాయం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బూర్గు చంద్రకళ ,ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేష్,మాజీ ఎంపీటీసీ బూర్గు కష్టారెడ్డి,ఉపసర్పంచ్ బోరెం ప్రకాష్ రెడ్డి,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పోలీస్ రిక్రూట్ మెంట్‌లో అవకతవకలపై చర్యలు తీసుకోవాలి

నవ తెలంగాణ-మోత్కూరు

పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్ మెంట్లో జరుగుతున్న అవకతవకలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని యువజన కాంగ్రెస్ జిల్లా నాయకుడు మందుల సురేష్ డిమాండ్ చేశారు. కానిస్టేబుల్ నియామకాల్లో పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డులో జరుగుతున్న అవకతవకలపై యువజన కాంగ్రెస్ ఇచ్చిన చలో ప్రగతి భవన్ కార్యక్రమానికి వెళ్లకుండా శనివారం మోత్కూరులో యువజన కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో యువజన కాంగ్రెస్ నాయకులు శేఖరాచారి, నర్సింహ ఉన్నారు.

ఆలేరు టౌన్ : యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఆలేరు మండల పట్టణ యూత్ కాంగ్రెస నాజీకులు హైదూాఖాద్దోని ప్రగతి భీజున్ జయట్టడిశ్చ్రీళ్ఖుభిండగా వీణుఐ ఎమ్‌డి ఇద్రిస్ అలీ ఆధ్వర్యంలో పోలీసులు వారిని అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో యూత్ కాంగ్రెస్ నాయకులు బంద్రు. జహంగీర్, సుంకరి విక్రమ్ యూత్ సభ్యులు ఉన్నారు.

బైరు నరేష్‌వ్యాఖ్యలపై నిరసన

నవతెలంగాణ- భూదాన్‌పోచంపల్లి

బైరు నరేష్ హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడినందుకుగాను. నిరసనగా శనివారం భూదాన్ పోచంపల్లిలో లక్ష్మీనారాయణ దేవాలయం నుండి ర్యాలీ మొదలై నేతాజీ చౌరస్తా, చౌటుప్పల్ చౌరస్తా మీదుగా పోచంపల్లి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో బజరంగ్‌దళ్ జిల్లా సహా సంయోజక్ ఇడం సాయి కష్ణ, జిల్లా గోరక్ష ప్రముఖ బల్ల దుర్వాసులు ఎం ఎం శివకుమార్ చిక్క కష్ణ సురకంటి రంగారెడ్డి తండా రమేష్, చింతల రామకష్ణ ,మహేందర్, బేతి నిఖిల్, మల్లేష్ ,రజనీకాంత్ సాయి శివ ,బజరంగ్దళ్ సభ్యులు హిందూ బంధువులందరూ పాల్గొన్నారు.

బీబీనగర్: హిందూ దేవతలను కించపరిచే విధంగా మాట్లాడిన బైరి నరేష్ దిష్టిబొమ్మను శనివారం బీబీనగర్ మండల కేంద్రంలోని పోచంపల్లి కూడలి వద్ద అయ్యప్ప స్వామి భక్తుల ఆధ్వర్యంలో దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో అంకోజు సుగ్రీవ చారి, జిలకపల్లి బసవయ్య ,శివకోటి పూర్ణాచారి, చెరుకు బాలరాజు గౌడ్, రామాంజనేయులు, మల్లగారు శ్రీనివాస్, పోట్టోళ్ళ శ్యామ్ గౌడ్, పంజాల సురేష్ గౌడ్, బెండ ప్రవీణ్, పొట్ట నవీన్,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఉదయం 6:30 నుండే యాదాద్రి దర్శనాలు

- నూతన సంవత్సర సందర్భంగా ఆలయం అలంకరణ

నవతెలంగాణ- యాదగిరిగుట్ట

ఆంగ్ల సంవత్సరాది తొలి రోజున యాదాద్రి దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఉదయం ఆరున్నర నుండి ఉభయ దర్శనాలు ప్రారంభించనున్నారు.జనవరి 1న ఉదయం 3 గంటలకే సుప్రభాతం ఆరాధన ఆలయంలో చేపట్టి భక్తులకు ఆరున్నర నుండి దర్శనానికి అనుమతి ఇచ్చేందుకు అధికారులు నిర్ణయం తీసుకున్నారు.కొత్త సంవత్సరం సందర్భంగా ప్రధాన ఆలయంతో పాటు పాత గుట్ట ఆలయాన్ని కూడా మామిడి తోరణాలు అరటిమట్టలతో అలంకరించారు .భక్తులకు విక్రయించే ప్రసాద కౌంటర్లను కూడా ఉదయం 5 గంటల నుండి తెరిచి రాత్రి 10 గంటల వరకు స్వామివారి ప్రసాదము లడ్డు పులిహోర అభిషేకం లడ్డూలను భక్తులకు అందుబాటులో ఉంచనున్నారు భక్తుల అవసరం మేరకు పులిహోర ప్రసాదం తయారు చేయించి విక్రయించనున్నారు కొండపై ఆలయ పరిసర ప్రాంతాలు క్యూ లైన్ లో ఎప్పటికప్పుడు అధికారులు శానిటేషన్ చేసెందుకు చర్యలు తీసుకుంటున్నారు సోమవారం ముక్కోటి ఏకాదశి సందర్భంగా కూడా భక్తులకు దేవస్థానం అధికారులు ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాటు చేస్తున్నారు.ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులు జరిపించే సుదర్శన నరసింహం నిత్య శాశ్వత కళ్యాణం ,శాశ్వత బ్రహ్మోత్సవాలు రద్దు చేస్తున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. దాంతోపాటు రెండో తేదీ నుండి 7వ తేదీ వరకు ఆలయంలో ఉదయం సాయంకాలం నిర్వహించే వెండి ముక్కు జోడి సేవలను ఐదు రోజులు సాయంత్రం 4:30 నుండి 5:30 వరకే నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో గీత తెలిపారు.

బీసీలకు చట్టసభల్లో 50శాతం రిజర్వేషన్లు కల్పించాలి

నవ తెలంగాణ-మోత్కూరు

దేశ జనాభాలో అత్యధిక జనాభా ఉన్న బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో శనివారం మోత్కూరులో నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో 65శాతం బీసీలు ఉన్నారని, రాజకీయ పార్టీలు వారిని కేవలం ఓటు బ్యాంక్ గానే వాడుకుంటున్నారే తప్ప రాజకీయంగా ఎదగనివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు బయ్యని పిచ్చయ్య, తండ సత్తయ్య, నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, పురుగుల నర్సింహ, గుండగోని రామచంద్రు, ఎడ్ల శ్రీనివాస్, నిలిగొండ మత్స్యగిరి, ఉయ్యాల అంజయ్య, బొడ్డుపల్లి మైసయ్య,బుర్ర సంతోష్, పట్టూరి అంజయ్య, లోడె రాజు, కోమటి లక్ష్మణ్, శ్రీను, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

పూర్ణగిరిలో అన్నదాన కార్యక్రమం

భువనగిరిరూరల్ : భువనగిరి మండలంలోని నమత్‌పల్లి గ్రామంలో స్వయంభు శ్రీ పూర్ణగిరి సుదర్శన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శనివారం భువనగిరికి చెందిన బర్రె సురేష్ రాజేశ్వరి దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి, భజన కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, లక్ష్మీనరసింహస్వామి ఉపాసనకులు బత్తిని రాములు గౌడ్, ఆలయ పూజారి పవన్ కుమార్ శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలను బతకనివ్వండి

నవతెలంగాణ-ఆలేరు రూరల్

గ్రామ స్వరాజ్యాన్ని పునాదులు వేయాల్సిన స్థానిక సంస్థలను వాటి పాలనను కేంద్ర రాష్ట్ర పాలకులు ధ్వంసం చేస్తున్నారని సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ బోనగిరి డివిజన్ కార్యదర్శి బేజారి కుమార్ అన్నారు.. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీలు నిధుల కొరతతో సతమతమవుతున్నాయన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్ళించిందని అన్నారు. అసలే గ్రామపంచాయతీలు వీధిదీపాలు వెయ్యలేని దీనస్థితిలో ఉన్నాయి అన్నారు. కొందరు సర్పంచులు అప్పుల పాలయ్యారన్నారు. కొందరు భరించలేని స్థితిలో రాజీనామాలు చేస్తున్నారన్నారు. ఈ పరిస్థితికి పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రభుత్వం సిగ్గు పడాల్సిన పరిస్థితి వచ్చింది అన్నారు .తక్షణమే ప్రభుత్వం గ్రామపంచాయతీలకు ఇచ్చిన నిధులు విడుదల చేయాలని లేకపోతే సర్పంచులు ఉద్యమానికి సిద్ధపడతారన్నారు.

లి వెల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి.

సీసీ రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన

నవతెలంగాణ -రామన్నపేట



గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులలో నాణ్యతను విస్మరించవద్దని వెల్లంకి గ్రామ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి సూచించారు. శనివారం గ్రామంలోని పదవ వార్డులో జరుగుతున్న సిసి రోడ్లు, డ్రైనేజ్ నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరాబోయే కాలంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సహకారంతో తనవంతు సహాయ సహకారాలు అందించి గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ముందుకు తీసుకువెళ్లడానికి కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు సభ్యులు ఎడ్ల సంజీవరెడ్డి, కనతాల శశిధర్ రెడ్డి, గోషిక కొండల్ రెడ్డి, వరికుప్పల కాశీరాం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



కలు గీత కార్మికులకు మోటార్ బైకులు ఇవ్వాలి

కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగోని జయరాములు.

నవతెలంగాణ -రామన్నపేట

తెలంగాణ కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో కూడిన ద్విచక్ర వాహనాలను అందించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగోని జయరాములు కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 560 జీవో ప్రకారం సొసైటీలకు 5 ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలని, కోటీవరాల పథకంలో ఇచ్చిన భూమికి నీటి వసతి కల్పించి, పొట్టి తాటి, ఈత ఖర్జూర, జీనుగు మొక్కలను ఇవ్వాలని ఆయన కోరారు. గీత కార్మికులకు ప్రమాద నివారణకు సేఫ్టీ మోకు ఇవ్వాలని, గీత బందు ప్రకటించాలన్నారు. నీరా కేంద్రాన్ని త్వరగా ప్రారంభించాలని, మండలంలో సామాజిక పింఛన్ల దరఖాస్తులను స్వీకరించి, అర్హులైన వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘ రాష్ట్ర నాయకులు అంతటి అశోక్, జిల్లా ఉపాధ్యక్షుడు బావడ్లపల్లి బాలరాజు, కునూరు మల్లేశం, మండల నాయకులు మునుకుంట్ల లేని న్, పబ్బతి ఆంజనేయులు, దుబ్బాక ఉపసర్పంచ్ గుండాల బిక్షం పాల్గొన్నారు.

పురాతన ఆలయాలను కాపాడుకుందాం

నవతెలంగాణ- చింతపల్లి



పురాతనమైన దేవాలయాలను కాపాడుకుందామని జిల్లా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి అన్నారు. శనివారం చింతపల్లి మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన పురాతనమైన దేవాలయాల నిర్మాణా పనులను పరిశీలించడానికి వెళ్లిన సమయంలో ,అక్కడ పురాతన చరిత్ర గలిగిన అమ్మవారు విగ్రహం బయల్పడింది. ఆ విగ్రహానికి కొన్ని సంవత్సరాల చరిత్ర ఉంది అని గ్రామ పెద్దలు తెలిపారు. ఇట్టి విగ్రహాలను పురాతనమైన దేవాలయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఇట్టి దేవాలయానికి నిర్మాణానికి అయ్యే ఖర్చులు భరిస్తానని తెలిపారు. వారి వెంట ఉప సర్పంచ్ ప్రేమలత పరమేష్, వార్డు సభ్యులు శ్రీనివాస్ గ్రామ పెద్దలు తదితరులున్నారు.

సాగర్ నియోజకవర్గ నాయకుల అరెస్ట్

నవతెలంగాణ- తిరుమలగిరి సాగర్

యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి తలపెట్టిన పోలీస్ నోటిఫికేషన్‌లో తప్పులను సవరించాలని ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి తరలి వెళ్లిన సాగర్ నియోజకవర్గం నాయకులు నల్లగొండ జిల్లా యువజన ఉపాధ్యక్షులు దేపావత్ శివాజీ నాయక్, నాగార్జున సాగర్ నియోజక వర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు ,ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్ లను ప్రగతి భవన్ ముందు హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేసి గోషామహల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దెపావత్ శివాజీ నాయక్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఉన్నా పోలీస్ రిక్రూట్మెంట్ వ్యవస్థ నోటిఫికేషన్ లో ఎక్కడ ఏ రాష్ట్రంలోని వ్యవస్థను తీసుకొచ్చి నిరుద్యోగు లను మోసం చేస్తున్న ప్రభుత్వం కెసిఆర్ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. అదేవిధంగా పోలీస్ రిక్రూమెంట్ లో ఉన్న తప్పులను సవరించకపోతే త్వరలోనే ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున యువజన కాంగ్రెస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని తెలియజేశారు.

డిండి : కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జర్పుల లక్ష్మీతిరుపతి నాయక్ అన్నారు. శనివారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూమెంట్ బోర్డ్ నియామకాల అవకతవకలపై తలపెట్టిన చలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరి వెళ్తున్న కాంగ్రెస్ నాయకులను ముందస్తు జాగ్రత్తగా పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలీసు రిక్రూట్మెంట్ లపై అవకతవకలు జరుగుతున్నాయని వాటిని అడ్డుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చలో ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికిపిలుపు నివ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకుల ను అరెస్టు చేయడం సహించబోమని, ప్రభుత్వం పోలీసు రిక్రూట్ మెంట్ లను సక్రమంగా నిర్వహించాలని లేని పక్షంలో యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని ఆమె అన్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు సాయి రాథోడ్ ను అరెస్ట్ చేశారు.

చివ్వేంల : తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ లో జరుగుతున్న అవకతవకలకు నిరసనగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రగతి భవన్ ముట్టడి కార్యక్రమానికి చివ్వెంల మండల కేంద్రం నుండి బయలుదేరుతున్న మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పటాన్ సమీర్ ని ముందస్తు అరెస్టు చేశారు. చివ్వెంల పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ మహేందర్,మండల సోషల్ మీడియా ఇన్చార్జ్ వీరబోయిన మహేష్ యాదవ్, నునావత్ రాజు,ధరావత్ రమేష్,ధరావత్ సైదా,హరీష్,,శ్రీకాంత్,సుధీర్, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

నవతెలంగాణ- దేవరకొండ

దేవరకొండ పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషిచేనునట్లు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలో 9వ వార్డులో రూ. 15 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు పనులను ప్రారంభించారు. పట్టణ ప్రగతిలో భాగంగా అన్ని వార్డులలో సమస్యలను గుర్తించి అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. పట్టణంలో మౌలిక వసతులను మెరుగు పరచడంతో పాటు పచ్చదనాన్ని పెంపొందించాలని దఢ సంకల్పంతో పట్టణ ప్రగతి, హరితహారం కార్యక్రమం ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, వైస్ చైర్మన్ రహత్ అలీ ,స్థానిక కౌన్సిలర్ హనుమంతు వెంకటేష్ గౌడ్ , మున్సిపల్ కమిషనర్ వెంకటయ్య, ఏఈ రాజు, పంచాయతీరాజ్ శంకర్, పున్న వెంకటేశ్వర్లు, వేముల రాజు ,వర్త్య దేవేందర్



నాయక్ ,సైదులు, జయప్రకాష్ నారాయణ, మహమ్మద్ రైస్, బొడ్డుపల్లి కృష్ణ, ఇలియాస్, హనుమంతు సాయి, ముత్యాల రవి ,మల్లేష్, గిరి పాల్గొన్నారు .

బీజేపీవి ఫాసిస్ట్ విధానాలు

నవ తెలంగాణ- నకిరేకల్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరంకుశంగా, నియంతత్వంగా వ్యవహరిస్తూ ఫాసిస్టు విధానాలకు పాల్పడుతుందని పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూరు సాగర్, జిల్లా అధ్యక్షుడు అంబటి చిరంజీవి పేర్కొన్నారు. శనివారం స్థానిక జాయ్ కళాశాలలో పిడిఎస్‌యూ, పివైఎల్ ఆధ్వర్యంలో యానాల వీరారెడ్డి వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో దోపిడీ అసమానతలకు వ్యతిరేకంగా యానాల వీరారెడ్డి పోరాటం నిర్వహించాడని, కుల, మతరహిత సమాజం కోసం పోరాటం చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు సైదులు, ఆయా సంఘాల ప్రతినిధులు మామిడోసు వెంకన్న, ఆర్ సురేష్, మధు, స్వరూప, స్వాతి, మను, రేణుక, రాజు, శివ పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ -తిరుమల సాగర్

మండల కేంద్రంలోని గ్రేట్ వే, చైతన్యపాఠశాలలో శనివారం ముందస్తు నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ బ్రహ్మచారి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి ఒక్కరు వచ్చే సంవత్సరం ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ఆ లక్ష్యాన్ని సాధించే విధంగా ముందుకు వెళ్లాలని అన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రు లకు శ్రేయోభిలాషు లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులచే 2022 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2023 నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ విద్యార్థులచే సంస్కృతిక కార్యక్రమాలు ,ఆటపాటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ చారి ,కర్రస్పాండెంట్ బాలకష్ణ ,ఉపాధ్యాయులు వెంకటరెడ్డి, యాదగిరి, అంజి, శరణ్య ,శ్రీలత ,సరిత ,శోభ ,మంజుల, మోక్ష , పరమేష్, నగేష్ ,అశోక్ ,లక్ష్మి ,భాను ,మాధవి , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దైద కృష్ణయ్య కుటుంబ సభ్యులకు పరామర్శ

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు దైద కిరణ్ మాదిగ తండ్రి దైద కృష్ణయ్య ఇటీవల గుండె పోటుతో మతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేష్ మాదిగ శనివారం కష్ణయ్య చిత్రపటం వద్ద పూలమాలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. మిర్యాలగూడ, నాగార్జునసాగర్ నియోజకవర్గాల ఇన్చార్జులు ముచ్చ ఏడుకొండలు మాదిగ, మడుపు శ్రీనివాస్ మాదిగ, నాయకులు కొమ్ము శ్రీనివాస్, పుట్టల సందీప్, సంద్ర నాగరాజు, సంద్రాల శంభయ్య, శ్రీనివాస్ దైద శ్రీనివాస్, ఉబ్బపల్లి శంకర్, శ్రీకాంత్, ఊర రామకష్ణ, గోడపురి శ్రీనివాస్, రాజ్ కుమార్ మాదిగ, మంద శేఖర్, కత్తుల అవినాష్ పాల్గొన్నారు.



యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 2023 సంవత్సరం క్యాలెండర్ ను మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఆ సంఘం జిల్లా కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి మండల అధ్యక్ష కార్యదర్శులు భాను ప్రకాష్ , కే వెంకన్న లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా యుటిఎఫ్ పనిచేస్తుందన్నారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులు, చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో. ఉపాధ్యక్షులు జి ఆదినారాయణ. ఎస్ పద్మ. కార్యదర్శులు ఎం సురేష్, ఎం నాగబాబు, పురుషోత్తం , వెంకటేశ్వర్లు, రేఖలయాదయ్య, జి శోభ, ఎల్లారెడ్డిగూడెం ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు నాగార్జున పాల్గొన్నారు.

మిర్యాలగూడను జిల్లాగా ప్రకటించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడను జిల్లాగా వెంటనే ప్రకటించాలని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, ఏఐఎంఐఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ ఫరూక్ లు అన్నారు. జిల్లా సాధన ఉద్యమంలో భాగంగా 175వ రోజు భాగంగా వారు శనివారం పట్టణంలోని చైతన్య నగర్ సెయింట్ జాన్స్ హై స్కూల్ విద్యార్థులకు మిర్యాలగూడ జిల్లా ఏర్పాటు పట్ల ఉపయోగాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని అర్హతలు ఉన్న మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయకుండా ప్రభుత్వం అలసత్వం వహిస్తుందన్నారు. మిర్యాలగూడ జిల్లాగా అయితే విద్య, వైద్యం, అన్ని రకాల అన్ని వర్గాల వారికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్నారు. నిరుద్యోగులందరికి ఉద్యోగ అవకాశాలు పెద్ద ఎత్తున ఉద్యోగాలు మన జిల్లాలోనే వస్తాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి అన్ని వనరులు, అన్ని అర్హతలు, సహజ సంపదలు ఉన్న మిర్యాలగూడను జిల్లాగా ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అల్లుబెల్లి శ్రీనివాసరెడ్డి, విద్యార్థులు సంజన, భవ్యశ్రీ, లక్ష్మీసౌజన్య, అశ్విత, ప్రీతి, అదీలుబాబా, సంజయ్, మణిదీఫ్, ఉదయకుమార్, శ్రవణ్ పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కనూ పెరిగేలా సంరక్షించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

నర్సరీల్లో నాటిన ప్రతిమొక్క పెరిగేలా సంరక్షించాలని ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. శనివారం మండలంలోని గూడూరు, భూట్యానాయక్, చింతపల్లిలోని నర్సరీలను పరిశీలించి ఆమె మాట్లాడారు. నర్సరీలో బ్యాగుల్లో మట్టిని నింపి విత్తనాలు వేసి మొక్కలు ఎదిగేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఈసీ కళావతి, టిఏలు రాజేశ్వరి, శ్రీనివాస్, పంచాయతి సెక్రటరీలు పుల్లారెడ్డి, సతీష్, మాధవరెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిజియుఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధీరావత్ మోతిలాల్ నాయక్ ఎంఈఓ బాలాజీ నాయక్ లు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన సంఘం జిల్లా కార్యవర్గ సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. గడిచిన 5 ఏళ్లలో ఉపాధ్యాయుల పదవులు, ప్రమోషన్లు చేపట్టలేదు అన్నారు. వెంటనే ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా రమావత్ నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా కొర్ర కష్ణకాంత్ నాయక్ లు రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఈ చత్రునాయక్, బాలు నాయక్, ధర్మానాయక్, ధీరావత్ వెంకన్న, లాఖ్య నాయక్, విద్యాచందర్, రామదాసు, రామానాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీనివాసరావు, గిరినాయక్, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే వేముల

నవతెలంగాణ -రామన్నపేట

మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన వార్డు సభ్యులు, టిఆర్ఎస్ నాయకులు శంబాల వెంకటేష్ తండ్రి శంబాల లక్ష్మయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో స్థానిక మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం శనివారం ఆయన భౌతిక ఖాయంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు.అంతకుముందు మండలంలోని దుబ్బాక గ్రామానికి చెందిన గట్టు రాజ మల్లయ్య ఇటీవల మృతి చెందడంతో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ మండల పార్టీ అధ్యక్షులు గంగుల వెంకట రాజారెడ్డి, బత్తుల కృష్ణ గౌడ్, కొత్తగూడెం సర్పంచ్ చిల్లర కైలాసం, ఎంపిటిసిలు మాడు రి జ్యోతి రామచంద్రరావు, రామన్నపేట ఎంపీటీసీ రేహాన్, బిఆర్ఎస్ పార్టీ రామన్నపేట పట్టణ మాజీ అధ్యక్షులు రామిని రమేష్, అక్రమ్, గొలుసుల ప్రసాద్, వైద్యం సాయి, పరమేష్ తదితరులున్నారు.